RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 26 సెప్టెంబర్ 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:99

# తమిళనాడు అవలంభిస్తున్న

## సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం హృదయాన్ని తాకింది



చెన్నై: చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విద్యలో ముందంజలో తమిళనాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభం..

ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు సంతోషం..

అన్నాదొరై, కరుణానిధి, కామరాజ్ నాడార్ వంటి గొప్ప యోధుల జన్మస్థలం తమిళనాడు....

కరుణానిధి విజన్‌ను అమలు చేస్తున్న స్టాలిన్, ఉదయనిధిలను అభినందిస్తున్నా...

ఇందిరాగాంధీ కామరాజ్ ప్లాన్‌ను అనుసరించారు..

కామరాజ్ తమిళనాడులో తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం అనుసరిస్తోంది...

ఈ కార్యక్రమం తమిళనాడు యువతకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉంటుంది.

తమిళనాడు అవలంభిస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం హృదయాన్ని తాకింది...

బ్రేక్‌ఫాస్ట్‌తో పేద విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది...

తెలంగాణలోనూ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రారంభిస్తాం....

నాన్ ముదలవన్ (స్కిల్ డవెలప్‌మెంట్) రూ.10 వేల ఉపకార వేతనం ప్రభుత్వ కళాశాలలకు వెళ్లే బాలురు, బాలికలకు ఇచ్చే ఈ స్కీమ్‌లు ఉండడం అదృష్టం...

తమిళనాడు పేదలకు అండగా మంచి సీఎం స్టాలిన్ ఉన్నారు...

ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకపరమైన బలమైన సంబంధం ఉంది.

1991 సరళీకరణ తర్వాత సరళీకృత ఆర్థిక విధానాలతో తమిళనాడులో మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగం అభివృద్ధి చెందింది..తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగాలు అభివృద్ధి చెందాయి.

సామాజిక న్యాయం అమలులో తమిళనాడు-తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయి...

మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం...

మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం, 27 శాతం ఎస్సీ, ఎస్టీలకు, మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం...

భారతీయులంతా తమిళనాడు విద్యా విధానంతో స్ఫూర్తి పొందారు....

దేశంలో మొట్టమొదటగా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించింది తమిళనాడు రాష్ట్రమే.

తమిళనాడు అమలు చేస్తున్న విద్యా విధానం మాకు ప్రేరణ కలిగించింది.

దక్షిణాదికి చెందిన కేరళ, కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు తమిళనాడు విద్యా విధానం ఆదర్శంగా నిలిచింది.

తెలంగాణలో మా ప్రభుత్వం, నేను విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం...

విద్యా శాఖను నా దగ్గరే ఉంచుకున్నా...

మా రాష్ట్రంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం.

తెలంగాణ నుంచి ప్రతి ఏటా 1.10 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలల నుంచి బయటకు వస్తున్నారు...

నైపుణ్యలేమితో ఉద్యోగాలు దక్కకపోతుండడంతో వారి స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేందుకు వీలుగా

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం...

పీపీపీ విధానంలో ఈ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.. దానికి ఛైర్మన్‌గా ఆనంద్ మహేంద్రను నియమించాం. కార్పొరేట్ సంస్థల అధిపతులను డైరెక్టర్లుగా నియమించాం...

మేం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని ప్రారంభించాం. ఇక్కడ అనేక మంది క్రికెట్, టెన్నిస్, ఇతర క్రీడాకారులు ఉన్నారు...

మనకు 140 కోట్ల మంది ప్రజలు ఉన్నా ఒలింపిక్స్‌లో మనకు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదు...

4-5 కోట్ల జనాభా లేని దక్షిణ కొరియాకు 32 గోల్డ్ మెడల్స్ వచ్చాయి...

30 ఎకరాలు ఉన్న దక్షిణ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వాళ్లకే 16 గోల్డ్ మెడల్స్ దక్కాయి...

ఒక క్రీడాకారిణికే మూడు అర్చరీ గోల్డ్ మెడల్స్ వచ్చాయి.. మరి మన విజయ గాథ ఎక్కడ ఉంది...

75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో మనం ఎక్కడ ఉన్నాం... ఒక్క గోల్డ్ మెడల్ లేదు....

56 అంగుళాల ఛాతీతో ఏం ప్రయోజనం

అందుకే నేను యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించాం... అందులో సంజయ్ గోయెంకా, అభినవ్ బింద్రా, కపిల్ దేవ్, ఉపాసన కొణిదెల వంటి క్రీడాకారులు, కార్పొరేట్ వాళ్లను తీసుకున్నాం...

స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం....

తమిళనాడు-తెలంగాణ మధ్య సాంస్కృతిక, స్నేహ సంబంధాలు కొనసాగాలని కోరుకుంటున్నా...

తమిళ విద్యార్థులు, కోచ్‌లకు స్పోర్ట్స్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పిస్తాం...

ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ సాధించే బాధ్యత తెలంగాణ-తమిళనాడు తీసుకుంటాయి... మోదీ, అమిత్ షాతో అది సాధ్యం కాదు...

గతంలో %ూజ, ూ, ూదీజ%, మైనారిటీలకు వేర్వేరు పాఠశాలలు ఉండేవి. మేం వారంతా వేర్వరని అనుకోవడం లేదు...

వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. %ూజ, ూ, ూదీజ%, మైనారిటీ విద్యార్థులంతా ఒకే చోట ఉంటారు.. చదువుకుంటారు..

ప్రతి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్నాం...

1956లో ప్రారంభించిన ఐటీఐల్లో ఇప్పటికీ అదే సిలబస్ కొనసాగిస్తున్నారు... ఇప్పటికీ డీజిల్ మెకానిక్, ప్లంబర్ ట్రైనింగ్ ఇస్తున్నారు.. అక్కడ శిక్షణ తీసుకున్న వారికి ఉపాధి లభించడం లేదు..

టాటా కంపెనీ భాగస్వామ్యంతో తెలంగాణలో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (%ూుజ%) అప్‌గ్రేడ్ చేస్తున్నాం...

ఇటీవలే మేం నూతన విద్యా విధానం తీసుకువచ్చాం.. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి నర్సరీ ప్రారంభిస్తున్నాం...

తమిళనాడులో మాదిరే తెలంగాణలో కూడా అనేక ఉన్నత విద్యా సంస్థలున్నాయి...

తమిళనాడు... తెలంగాణ దేశానికి రోడ్‌మ్యాప్ ఇవ్వనున్నాయి.. నాలెడ్జ్ హబ్ కానున్నాయి...

తమిళనాడు మాదిరే తెలంగాణ కూడా విద్యపై చేసే వ్యయాన్ని భవిష్యత్ తరాలపై పెట్టుబడిగా భావిస్తుంది..

కేవలం విద్య మాత్రమే దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి సాధనకు మార్గమని భావిస్తున్నాం.

మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన సోదరుడు తిరు స్టాలిన్ గారికి, తమిళనాడు ప్రజలందరికీ అభినందనలు తెలియజేస్తున్నా.

విద్యను విప్లవంగా మేం భావిస్తున్నాం...

## తెలంగాణ సీడ్ బోల్ ఆఫ్ ఇండియా గా ఎదగాలి..

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్‌లో మంత్రి ఆవిష్కరణలు, ఎగుమతులు, రైతుల ఆదాయాన్ని ప్రస్తావిస్తూ సీడ్ కంపెనీలు దేశ నిర్మాతలు

హైదరాబాద్, సెప్టెంబర్ 25: తెలంగాణ "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా"గా కొనసాగాలంటే పరిశోధనను బలోపేతం చేసి, ఎగుమతులను విస్తరించి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

జూబ్లీహిల్స్‌లోని హోటల్ దస్పల్లా లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్ 2025లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, సీడ్ కంపెనీలు "దేశ నిర్మాతలు" అని వారికి రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కాన్‌క్లేవ్‌లో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కె. సత్యనారాయణ తదితరులు కూడా పాల్గొన్నారు.

వ్యవసాయంలో నాణ్యమైన విత్తనం అత్యంత ముఖ్యమైన ఇన్‌పుట్ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. "విత్తనం దిగుబడిని నిర్ణయిస్తుందని, ఎరువులు మరియు నీటి పారుదల సామర్థ్యాన్ని పెంచుతుందని, మొత్తం వ్యవసాయంలో విత్తనాలు చాలా ముఖ్యమని వీటి వల్లనే అధిక దిగుబడి రకాలు రైతుల ఆదాయాన్ని నిలబెట్టడానికి కీలకం," అని అన్నారు.

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన ప్రశంసిస్తూ, రోజూ వ్యవసాయం చేసే రాజకీయ నాయకుడిగా ఆయన ప్రత్యేకమైన వ్యక్తి అని అభివర్ణించారు. "రైతుల కష్టాలను ఆయన బాగా అర్థం చేసుకుంటారని అన్నారు,

ఆయన నాయకత్వంలో డిసెంబర్ 2023 నుండి ప్రతి ఖరీఫ్, రబీ సీజన్‌లో తెలంగాణ రికార్డు స్థాయి ఉత్పత్తి సాధించింది," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ దేశంలో నంబర్ వన్ వరి ఉత్పత్తి రాష్ట్రంగా అవతరించిందని కూడా అన్నారు.

సీడ్ కంపెనీలు పరిశోధన, అభివృద్ధిపై మరింత దృష్టి సారించాలని, ముఖ్యంగా అధిక దిగుబడి ఇచ్చే కొత్త వరి రకాలను అభివృద్ధి చేయాలని పిలుపు నిచ్చారు. "అన్ని పంటలలోనూ ఆవిష్కరణలు జరగాలి. అదే రైతుల ఆదాయాన్ని పెంచే మార్గం," అని అన్నారు.

తెలంగాణ సీడ్ పరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో విస్తరిస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఫిలిప్పీన్స్‌కు ఇప్పటికే విత్తనాలు, బియ్యం ఎగుమతి చేస్తున్నామని ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, బుర్కినా ఫాసో, ఇతర ఆఫ్రికన్ దేశాలకు కూడా ఎగుమతుల ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

"విత్తనాల ఎగుమతికి గొప్ప అవకాశాలు ఉన్నాయి. మన సాఫ్ట్‌వేర్ పరిశ్రమ తెలంగాణ పేరు ప్రపంచానికి చేర్చినట్లే, మన సీడ్ పరిశ్రమ కూడా సరిహద్దులు దాటి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టగలదు," అని అన్నారు. సీడ్ తయారీ కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.

గతంలో వ్యవసాయ విశ్వ విద్యాలయాలు మాత్రమే మెరుగైన రకాల విత్తనాలకు మూలమని గుర్తు చేశారు. డిమాండ్ పెరిగిన తరువాత ప్రైవేట్ సీడ్ కంపెనీలు స్థాపించబడి, పరిశోధన, హైబ్రిడ్ అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడం మొదలుపెట్టాయి.

వీటి ప్రయోజనాలను ప్రతినిధ్యం వహిస్తూ, ప్రభుత్వంతో సమన్వయం కల్పించేందుకు 1995లో హైదరాబాద్‌లో సీడ్స్‌మెన్ అసోసియేషన్ నమోదు చేయబడింది. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ సంఘం ప్రస్తుతం 505 మంది సభ్యులతో ఉంది. ఇందులో సీడ్ కంపెనీలు, అసోసియేట్ సభ్యులు, గౌరవ సభ్యులు ఉన్నారు. రెండేళ్ల పదవీ కాలానికి ఎన్నికయ్యే ఎగ్జిక్యూటివ్ కమిటీ విధాన మార్గ దర్శకత్వం వహిస్తుంది, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తుంది. సభ్య సంస్థలు ప్రతి సంవత్సరం రూ.90 లక్షల నుండి రూ.1 కోటి వరకు వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు బ్రీడర్ సీడ్ సరఫరా కోసం చెల్లిస్తాయి. దీని ద్వారా పత్తి, మొక్కజొన్న, వరి, పొద్దు తిరుగుడు, కూర గాయలలో వాణిజ్య హైబ్రిడ్ల ఉత్పత్తి సాధ్యమవుతోంది.

ఈ సంఘం నోడల్ ఏజెన్సీగా కూడా పనిచేస్తుంది. బ్రీడర్ సీడ్ సరఫరా, నియంత్రణ నిబంధనల అనుసరణ, క్రమానుగత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాలు, విత్తన ధృవీకరణ సంస్థ, నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో (%ీూు×%) సమన్వయం కల్పించడం వీటి భాగంగా జరుగుతాయి. ఈ ప్రయత్నాలు తెలంగాణను విత్తన ఉత్పత్తి, సరఫరాలో అగ్రగామిగా నిలబెట్టాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సీడ్స్‌మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈ హైదరాబాద్ సీడ్ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించబడింది. సీడ్ కంపెనీలు, పరిశోధనా సంస్థలు, రైతు ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎన్.వి. రామకృష్ణతో పాటు ఇతర నాయకులు కూడా హాజరయ్యారు.సంఘం పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి కంపెనీలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో తమ పాత్రను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

"మంత్రి అయిన నేను, తెలంగాణ పౌరుడినైన నేను, మిమ్మల్ని దేశ నిర్మాతలుగా చూస్తున్నాను. మీ కృషితో రైతులు అభివృద్ధి చెందుతారు, రాష్ట్రం పేరు మరింత ప్రకాశిస్తుంది," అని అన్నారు.

## రైతుల భూహక్కులకు మొదటి ప్రాధాన్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద ఎంట్రీ అండ్ ఎగ్జిట్ వద్ద గ్రీన్ ఫీల్డ్ హై వే పనుల పరిశీలన**



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** పెనుబల్లి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయే రైతుల బాధను ప్రభుత్వం సున్నితంగా పరిగణిస్తోందని పేర్కొన్నారు. వారి భూ హక్కులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు

హైవే పనుల పరిశీలన

మంత్రి శ్రీనివాస రెడ్డి పెనుబల్లి మండలం ముత్తగూడెం వద్ద హైవే పనులను ఎంట్రీ%-%ఎగ్జిట్ ప్రాంతంలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే ఇచ్చిన ధరకు అదనంగా 12 శాతం నష్టపరిహారం రైతుల డిమాండ్ ప్రకారం చెల్లించాలని





ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ఆదేశించారు

మిగిలిన ముక్కల భూములకూ నష్టపరిహారం

హైవే నిర్మాణంలో ముక్కలుగా మిగిలిన రైతు భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని మంత్రి సూచించారు. రైతుల సాగు ప్రక్రియకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లను నిర్మించాలని ఆదేశించారు అలాగే అవసరమైన మేర డ్రెయిన్‌లను కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి వైరా ఎమ్మెల్యే రాం దాస్ నాయక్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాబలం

26 సెప్టెంబర్ 2025 శుక్రవారం

# యువత అమెరికా కలలు కల్లలేనా?

దుర్మార్గమైన 50 శాతం టారిఫ్ వడ్డన తర్వాత ట్రంప్ అన్నయ్య తన భారతీయ సోదరులకు మరో దుర్మార్గపు వడ్డన సిద్ధం చేశారు. హెచ్‌వన్-బి వీసా ఫీజు పెంచి ఇప్పటికే అతలాకుతలమైపోతున్న భారత ప్రజానీకానికి మరో గిఫ్ట్ ప్యాకెట్ ఇచ్చారు. హెచ్‌వన్-బి వీసా మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాకు బయట ఉంటే తక్షణమే అమెరికా గడ్డమీద అడుగుపెట్టం డోయ్ అని ఢంకా కొట్టారు. ఇదే అనువైన సమయమని అమెరికాకు భారత్ నుండి ఫ్లైట్ చార్జీలు 50 వేల నుండి లక్షలకు పెంచేశారు. ఈ చర్యలతో కుదేలైపోతున్న ఐటీ రంగం మన కళ్ల ముందు కనిపిస్తోంది. హెచ్‌వన్-బి వీసా ఉద్యోగులు ఇక నుండి తమ వీసా కోసం మూడు వేలు, అయిదు వేల డాలర్లు చెల్లించే కథకు ఫుల్ స్టాప్. నేడు అమెరికా కలలను సాకారం చేసుకోవాలనుకుంటే 85 లక్షల రూపాయలు సంవత్సరానికి వీసా కోసం మాత్రమే ఖర్చు పెట్టాల్సిన గడ్డు పరిస్థితి వచ్చింది. అంటే 1900 శాతం ఛార్జ్ పెరిగింది. సెప్టెంబర్ 20న అమెరికా కాలమానం ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త వీసాల కోసం ఇక నుండి 85 లక్షల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. హెచ్‌వన్-బి వీసాను 1990లో అమెరికా అమలు చేసింది. టెంపరరీగా తమ దేశంలోని కొన్ని రంగాల్లో పనివారు అవసరం అని భావించి ఈ వీసాను ప్రమోట్ చేసింది. 2023లో 23 శాతం ఇండియన్ ఇంజినీర్లు అమెరికాలో ఈ వీసా ద్వారా పనిచేశారు. అది 2025లో 65 శాతానికి చేరుకుంది. ఇప్పుడు ఈ ఫీజు పెంచడంతో అమెరికాలో ఈ వీసాలను ఉపయోగించుకున్న కొన్ని కంపెనీలు నేడు ఇరకాటంలో పడ్డాయి. హిందుస్థాన్ టైమ్స్ ప్రకారం, 2024లో మూడు లక్షల 99వేల 395 మందికి హెచ్‌వన్-బి వీసా మంజూరు కాగా, అందులో భారతదేశం శాతం 71గా ఉంది. చైనా శాతం 11.7గా ఉంది. 2022లో భారత దేశం శాతం 81గా ఉంది. అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు మంజూరైన నాలుగు లక్షల వీసాలలో 72 శాతం వీసాలు ఇండియన్స్ కోసమే కంపెనీలు వాడుకున్నాయి. ఈ లెక్కన చూస్తే, అత్యంత ప్రభావం భారతదేశం మీద మాత్రమే పడబోతుందని స్పష్టమవుతుంది. ప్రపంచీకరణ తర్వాత 1990ల నుండి వచ్చిన ఐటీ బూమ్ భారతదేశ కంపెనీలకు, భారతదేశ యువతరానికి ప్రాణవాయువును అందించింది. ఇంజనీరింగ్ డిగ్రీలు చేసి అమెరికా వెళ్లి లక్షలు గడించి తమ కలల్ని సాకారం చేసుకోవాలనుకున్న ఒక తరం ఆ రోజుల్లో సిద్ధమయింది. తమ కుటుంబ సభ్యులు యూఎస్‌లో ఉన్నారని చెప్పుకుంటూ గర్వంగా ఫీల్ అయ్యే ఒక అసహజమైన సాంస్కృతిక వాతావరణం ఏర్పడింది. దానికి తోడు అమెరికా అల్లుడు అంటూ వివాహాల మార్కెట్ రేట్లు కూడా అలానే పెరిగాయి. ఇంజనీరింగ్ కాలేజీలు అమెరికా ఆశలు అమ్ముకొని పుట్టగొడుగుల్లా వ్యాపించి లక్షలు వసూలు చేసేసి డిమాండ్ కంటే సప్లైని పెంచేసి లాభాల సంచుల్ని నింపుకున్నాయి. అమెరికాలో భారతీయ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు వీసా ఖర్చులను కంపెనీలే భరిస్తాయి. అయితే అది అప్పుడున్న పరిస్థితి. ప్రస్తుతం సంవత్సరానికి 85 లక్షలు చెల్లించడానికి దాదాపు 70 శాతం ఉద్యో గులకు అలాంటి జీతాలు లేవు. మరి కంపెనీలు ఇంత అధిక శాతాన్ని వీసా కోసం ఆ దేశాలకు ఎందుకు అందిస్తాయి? అన్నది ఒక ప్రశ్న. కాబట్టి ఈ రిస్కు ఏ కంపెనీలు కూడా ఇకముందు తీసుకునే పరిస్థితిలో ఉండవు. అవి ఐటీ స్టాఫ్ మీద విడిచి పెట్టేస్తాయి. వారు కూడా అంతంత ఫీజులను చెల్లించే స్థితిలో ఉండకపోవడం ద్వారా కొత్తవారు అమెరికా కలల్ని కలలుగానే ఉంచేసుకుంటారు. అంతర్జాతీయ పెట్టుబడికి ఒక నేల కావాలి. అత్యంత చవగ్గా దొరికే శ్రామికులు కావాలి. వారు శారీరక శ్రామికులైనా, మేధా శ్రామికులైనా సూత్రం ఒక్కటే. అందుకే ప్రపంచీకరణ అంటూ వారి ప్రయోజనాలకు పనికొచ్చే విధంగా వ్యవస్థను అటూ ఇటూ సర్దు కున్నారు. చవగ్గా దొరికే శ్రామికుల్ని గతంలో తేయాకు పంటల్లో బ్రిటీష్ వారు ఉపయోగించిన విధంగానే, అమెరికాలో ఐటీ పరి శ్రమలో కూడా ఉపయోగించుకున్నారు. ప్రయోజనం పొందింది రెండు వైపులా కార్పొరేట్ వర్గాలే.. మరలా ఇదే ఐటీ శ్రామికులు దేశానికి ముప్పు అని కొత్త ప్రవ చనాలు వల్లిస్తున్నారు. ఐటీ శ్రామికులు అమెరికా లాంటి దేశాలకు పయనించడం ద్వారా ఆ దేశాలకు బాగా పనికొచ్చింది. ప్రయోజనం పొందింది ఆ దేశాల కార్పొరేట్ వర్గమే. మరలా అవుట్ సోర్సింగ్ అంటూ అవే సర్వీసులు మరింత తక్కువ జీతాలకు భారతీయ శ్రామికులతో పని చేయించి ప్రయోజనం పొందింది మరలా కార్పొరేట్ వర్గమే. ఇదే శ్రామికులు సరైన ఉత్పత్తిని అందించడం లేదని పన్నెండు, పద్నాలుగు గంటలు పని చేయమని సెల విచ్చింది అవే కార్పొరేట్లు. అంతకంటే ఉన్నతమైన మరో మార్గం లేక అందులోనే అడ్జస్ట్ అయిపోయిన ఒక వర్గం ఇది. దేశాల మార్కెట్లు ఓపెన్ చేయాలనీ, గోద్రెజ్ తాళాలు కూడా బద్దలు కొట్టేసి ఓపెన్ చేయాలనీ దాన్నే ప్రపంచీకరణ అంటారనీ, ప్రపంచీకరణలో ప్రతి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ 1990 నుండి మనకు నేర్పారు.

# బీసీ రిజర్వేషన్ల అమలులో చిత్త శుద్ధి తో ఉన్నాం

## టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్



న్యూఢిల్లీ బీసీ రిజర్వేషన్ల అమలులో చిత్త శుద్ధి తో ఉన్నామని టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం నాడు అయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లు అమలుతోనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళుతున్నము. మా చిత్త శుద్ధి ఎవరు శంకించలేరు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో గెలవబోతున్నాం. సర్వే లు చేస్తున్నం. గెలిచే వారికే టిక్కెట్ ఇస్తామని అన్నారు.

సామాజిక వర్గం కాదు గెలిచే వారికే అవకాశం. డిసిసి అధ్యక్షులు ఎంపిక కోసం నియమించిన పరిశీల కుల సమావేశం సాయంత్రం జరుగుతోంది. సమావేశానికి మల్లికార్జున్ ఖర్గే రాహుల్ గాంధీ హాజరు అవుతారని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై చట్టబద్ధంగా వ్యవహరిస్తున్నాం . మేము కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదు. తప్పు చేసిన వారు, అవినీతికి పాల్పడినప్పుడు శిక్ష ఎదుర్కోవాల్సిందే . జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధమన్న కేటీఆర్ కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఫార్ములా కేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిపోయాడు. అరెస్టు కాక తప్పదు. బిఆర్ఎస్ లో ఇప్పటికే నాలుగు ముక్కలాట నడుస్తుంది. ఆ పార్టీ తిరిగి లేవడం అనేది అసంభవం . వచ్చే ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీనే ఉండదని అన్నారు.

# తెలంగాణ సుభిక్షం కోసమే గిరిప్రదక్షిణ హరీష్ రావు



**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి**: తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా.. సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకున్నారు. శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా గురువారం ఉదయం కొండ చుట్టూ ఆయన గిరిప్రదక్షిణ చేశారు. ఆయన వెంట గిరి ప్రదక్షిణలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే ,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత , ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , మాజీ డిసిసిబి చైర్మన్ ,టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కల్లూరి రాంచంద్రారెడ్డి, కసిరెడ్డి, ఫైళ్ల సత్యనారాయణ రెడ్డి, మధుసూదన రెడ్డి, సందిల్ల భాస్కర్ , ఇమ్మడి రామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడ్డమీది రవీందర్ గౌడ్, తోటకూరి బీరయ్య, కసావు శ్రీనివాస్ , అంకం నరసింహ తదితర వేలాదిమంది పార్టీ శ్రేణులు తండోపతండాలుగా గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపైకి వెళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని హరీష్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు హరీష్ రావు తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులకు వేద ఆశీర్వచనం అందజేశారు.

# ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి చర్చలు



హైదరాబాద్ లో మెట్రో రైలు సేవలను విస్తరించేందుకు.. ఇప్పుడున్న మొదటి దశ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో కీలక చర్చలు జరిపారు.

గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన సమావేశంలో ఎల్ అండ్ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సలహాదారు ఎన్.వి.ఎస్. రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎంఏయూడీ సెక్రెటరీ ఇలంబర్తి, హెచ్ఎంఆర్ఎల్ ఎండి సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం సెక్రెటరీ మాణిక్యరాజ్ పాల్గొన్నారు. ఎల్ అండ్ టీ గ్రూప్ సిఎండి ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్, సీఎండీ సలహాదారు డి.కె. సేన్, ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (%హావీ=హా%) ఎండీ, సిఈవో కె.వి.బి.రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా మెట్రో రైలు ఫేజ్ 1లో తమకున్న మొత్తం వాటాను రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఇప్పుడు ఎల్ అండ్ టీ మెట్రో పై ప్రస్తుతం ఉన్న దాదాపు రూ. 13,000 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించనుంది. దీంతో పాటు తమ కంపెనీ ఈక్విటీ విలువకు సుమారు రూ. 2,000 కోట్లు వన్%-%టైమ్ చెల్లింపు అందించాలని ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతిపాదించింది. ఈ చెల్లింపు పూర్తి చేసిన వెంటనే మెట్రో మొదటి దశ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది.

2014లో దేశంలో మెట్రో రైలు నెట్‌వర్క్ లో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్, ప్రస్తుతం తొమ్మిదవ స్థానానికి పడిపోయింది. హైదరాబాద్ గ్రేటర్ సిటీలో ట్రాఫిక్ రద్దీ, ప్రజా రవాణా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను విస్తరించే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఫేజ్ 2%ూ, 2దీ% విస్తరణలో భాగంగా ఎనిమిది కొత్త మెట్రో లైన్ల ప్రతిపాదనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దాదాపు 163 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం పంపిన మెట్రో విస్తరణ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయి. ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించిన కేంద్రం ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఫేజ్ 1 మెట్రోకు, ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన ఫేజ్ 2 విస్తరణకు సంయుక్త కార్యాచరణ అవసరమని సూచించింది. అందుకు వీలుగా ఒప్పందం (%ణవటఱఅత్‌ఱజవ చూస్త్రతీవవవవత్%) కావాలని కేంద్రం స్పష్టం చేసింది. ఫేజ్ 2లో కూడా ఎల్ అండ్ టీ భాగస్వామ్యం ఉండాల్సి ఉంటుందని సూచించింది.

కేంద్రం అభ్యంతరాల నేపథ్యంలో నెలకొన్న ప్రతిష్ఠంభనను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎల్ అండ్ టీ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మెట్రో ఫేజ్ 2లోనూ ఎల్ అండ్ టీ భాగస్వామ్యం పంచుకుంటే బాగుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగినంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఫేజ్ 1 మరియు ఫేజ్ 2 కారిడార్ల మధ్య సంయుక్త కార్యాచరణకు ఖచ్చితమైన ఒప్పందం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఒప్పందం కుదిరితేనే విస్తరించే రైలు కార్యకలాపాలు సజావుగా సాగుతాయని, ఆదాయ వ్యయాల భాగస్వామ్యంలో స్పష్టత ఉంటుందని సీఎం అన్నారు. రవాణా సంబంధిత వ్యాపారం నుంచి కంపెనీ తప్పుకున్నందువల్ల కంపెనీ ఈక్విటీ భాగస్వామిగా ఉండలేదని ఎల్ అండ్ టీ సీఎండీ అన్నారు. 2002 జులై 22న కుదిరిన రాయితీ ఒప్పందం ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన రూ. 3,000 కోట్ల వడ్డీ లేని రుణంలో రూ.2100 కోట్లు బకాయి ఉందని గుర్తు చేశారు.

చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్ 1 మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక ఒప్పందాలు, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మెట్రో రెండో దశ విస్తరణ వేగవంతమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, ఆమోదం తొందరగా వచ్చే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకం :

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూ డిల్లీ సెప్టెంబర్ 25 దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు

# సెబీకి విశ్వసనీయత ఉందా!

షార్ట్- సెల్లింగ్‌లో 24 జనవరి 2023న ప్రత్యేకత కలిగిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ షేరు ధర పడిపోతుందనే అంచనాతో దాని ధరపై పందెం వేయడం – అదానీ గ్రూప్ అకౌంటింగ్ అక్రమాలు, స్టాక్ మానిప్యులేషన్, షేర్ ధరలను పెంచడానికి ఆఫ్ షోర్ షెల్ కంపెనీలను ఉపయోగించిందని ఆరోపిస్తూ 106 పేజీల నివేదికను ప్రచురించింది. గత వారం ఈ ఆరోపణలలో కొన్నింటిని సెబీ తోసిపుచ్చింది. దాని నిబంధనల ప్రకారం అదానీ కంపెనీలు, సంబంధిత పార్టీల మధ్య ఎటువంటి లావాదేవీలు జరగలేదు. అందువల్ల, పెట్టుబడిదారులకు బహిర్గతం చేయవలసిన అవసరం లేదు. అవి మార్కెట్ మానిప్యులేషన్‌కు కారణమని పేర్కొంది. డబ్బులు దారి మళ్లించినట్లు లేదా నిధులను మళ్లించినట్లు లేదా పెట్టుబడిదారులు డబ్బును కోల్పోయినట్లు ఎటువంటి ఆరోపణలు లేవని కూడా సెబీ పేర్కొంది. అదానీ కంపెనీలు ఏదైనా సంస్థ నుండి తీసుకున్న రుణాలను దర్యాప్తు ప్రారంభానికి ముందే తిరిగి చెల్లించారని కూడా సెబీ పేర్కొంది. యోగ్యత ఆధారంగా, నిందించబడిన లావాదేవీలను తారుమారు లేదా మోసపూరిత లావాదేవీలు లేదా అన్యాయమైన వాణిజ్య పద్ధతులుగా వర్గీకరించలేమని కూడా నిర్ధారించబడింది. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, సెబీ అదానీ సంస్థలపై రెండు అభియోగాలను తొలగించింది, కానీ ఇన్‌సైడర్ ట్రేడింగ్ నుండి పబ్లిక్ ఫ్లోట్ ఉల్లంఘనల వరకు 22 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. గత సంవత్సరం, షార్ట్–సెల్లర్ సెబీ మాజీ చీఫ్ మాధబి పూరి బుచ్ అదానీ గ్రూప్ ఉపయోగించే ఆఫ్‌షోర్ నిధులతో సంబంధాలు కలిగి ఉన్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మే నెలలో భారతదేశ అవినీతి నిరోధక వాచ్‌డాగ్ హిండెబర్గ్ ఆరోపణల ఆధారంగా ఆమెపై మోపబడిన అన్ని అవినీతి ఆరోపణల నుంచి ఆమెను తొలగించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, హిండెబర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకురాలు నేట్ ఆండర్సన్, కంపెనీని ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల తర్వాత దానిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదికతో ప్రపంచం యావత్తూ గగ్గోలు పెట్టగా సెబీ ఆ కీలక ఆరోపణల్ని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలోని అతి ముఖ్యమైన రెగ్యులేటరీ సంస్థ సైతం అదానీ తదితర కార్పొరేట్లకు అనుకూలంగా మారిందనడానికిది తాజా తార్కాణం. అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరూపణ కాలేదు. అదానీ గ్రూప్ కంపెనీలు ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదు. ఆ సంస్థపై జరిమానా విధించాల్సిన అవసరం లేదు అని సెబీ హోల్ టైం మెంబర్ కమలేష్ చంద్ర వర్షనేరు తన ఆర్డర్‌లో పేర్కొనడం దిగజారుడు తనానికి నిదర్శనం. దీంతో అదానీ పవర్, గౌతం అదానీ, రాజేష్ అదానీలపై కొనసాగుతున్న దర్యాప్తు కార్యకలాపాలకు సెబీ మంగళం పాడింది. అదానీ గ్రూప్ తన కంపెనీల ఆదాయాన్ని పెంచడానికి, షేర్ల ధరలను కృత్రిమంగా మార్చడానికి విదేశీ బినామీ, షెల్ కంపెనీలను వాడుకుందని, అదానీ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అప్పట్లో వెల్లడించింది. ఆ దెబ్బతో ఆ సమయంలో స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు కంపెనీల విలువ దాదాపు లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ ఆర్థిక అక్రమాలను నిశితంగా పరిశీలించామని, సాక్ష్యాలను సంపాదించామని, దాదాపు 100 పేజీల సాక్ష్యాలను రిపోర్ట్‌లో హిండెన్‌బర్గ్ పేర్కొంది. అయినా అవేవీ సెబీ విచారణలో అక్కరకు రాలేదు లేదా వాటిని చూడ నిరాకరించినట్టుంది. ఏలినవారి మద్దతుగల శతకోటీశ్వరుడు తప్పు చేశారనీ, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారనీ సెబీ చెప్పగలదా? ముమ్మాటికీ అలాంటిది అసంభవమని గత పదేళ్ల చరిత్ర చెబుతోంది. అప్పటి సెబీ చైర్‌పర్సన్ మాధాబి పురీ బుచ్‌కు అదానీ గ్రూపు సంస్థలతో ఉన్న అక్రమ ఆర్థిక సంబంధాన్ని సైతం హిండెన్‌బర్గ్ బయటపెట్టిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారం అంటూనే బెర్ముడా, మారిషస్ వంటి ఆఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు బుచ్ ఫ్యామిలీ అంగీకరించిన విషయం లోకానికెరుకే! తన భర్త బాల్య స్నేహితుడు నిర్వహిస్తున్న ఫండ్‌లోనూ పెట్టుబడులు పెట్టారని మాధాబి అప్పట్లో ధ్రువీకరించారు. 'అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ చైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయి. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుంది' అని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. అదానీ కంపెనీలతో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధాబి చరిత్ర ఇదే. దేశంలో కార్పొరేట్ కంపెనీల ఆర్థిక వ్యవహారాలను నియంత్రించవలసిన సంస్థకు అధినేతలుగా అటువంటి వ్యక్తులను నియమించడంలోనే అసలు తిరకాసు ఉంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలు క్రమంలో దేశంలో కార్పొరేట్లు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకుల మధ్య బలమైన బంధం ఏర్పడింది. ఆ బంధం గత పదకొండేళ్ల నరేంద్ర మోడీ పాలనలో మరింతగా బలపడింది. అందుకే ఈ మూడు తరగతులకు చెందినవారు ఒకరినొకరు సమర్ధించుకోవడం రివాజుగా మారింది. తాజా అంశం వాటిలో ఒకటి మాత్రమే! అదానీ సెకీ కుంభకోణం గురించి ఒకసారి గుర్తు తెచ్చుకున్నా ఈ విషయం అర్థం అవుతుంది. అదానీ గ్రూపు కార్పొరేట్లు, సెకీ, రాష్ట్ర విద్యుత్ రంగ ఉన్నతాధికారులు అప్పటి ప్రభుత్వాధినేతతో జరిపిన మంతనాలు, వేల కోట్ల రూపాయలు చేతులు మారడం, ఇవన్నీ ఒక్కసారి సినిమా రీల్ మాదిరి తిరుగుతాయి.

## అసెంబ్లీ స్వపక్షంలో విపక్షం

విజయవాడ, సెప్టెంబర్ 15,ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో కూటమి లో మిత్ర పక్షాలుగా ఉన్న టీడీపీ, జనసేన ల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. అయితే ప్రజా సమస్యలపైనే ప్రశ్నిస్తున్నామని వారు చెబుతున్నప్పటికీ ఎక్కడో తేడా కనపడుతుందే అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో విచిత్రమైన పరిస్థితి అసెంబ్లీ సమావేశాల్లో చూడాల్సి వస్తుంది. కొన్ని అంశాలపై జనసేన మంత్రులను టీడీపీ ఎమ్మెల్యేలు ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించాలని చూస్తుంటే, జనసేన ఎమ్మెల్యేలు కూడా తామేమీ తక్కువ తినలేదంటూ టీడీపీ మంత్రులు ఇబ్బంది పడే ప్రశ్నలను వేస్తున్నారు. ఫలితంగా ఈ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.అసెంబ్లీ సమావేశాల్లో జనసేన లబ టీడీపీ అన్నట్లుగా చర్చలు నడుస్తున్నాయి. తొలుత టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు ఇటీవల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇబ్బంది పడే విధంగా ప్రశ్నలు వేశారు. తాము కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి సమస్యను చెప్పుకుంటే ఉప ముఖ్యమంత్రి ఆదేశాలుండాలని చెబుతున్నారని ఆయన అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సక్రమంగా పనిచేయడం లేదని పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ శాఖపై బొండా ఉమామహేశ్వరరావు నిందలు వేసేందుకు ప్రయత్నించారు. ఇక మరో సీనియర్ సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరినే అనుసరిస్తుందని పరోక్ష వ్యాఖ్యలు చేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. రహదారులు బాగాలేవని.. తాజాగా తాడేపల్లి గూడెం నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టీడీపీ మంత్రులు నిర్వహిస్తున్న శాఖపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని, కాంట్రాక్టరును అడిగితే గతంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లిస్తే తాము రోడ్ల మరమ్మతులు చేపడతామని అన్నారని, అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని చెప్పుకుంటున్న మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. అంటే జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రాష్ట్రంలో రహదారులు బాగా లేవని అసెంబ్లీ సాక్షిగా పరోక్షంగా అనడంతో ప్రభుత్వం కూడా ఇరుకునపడిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఇవి యధాలాపంగానే జరిగాయా? లేక ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికి ఇటువంటి అంశాలు లేవనెత్తుతున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

**మండలిలో మాత్రం వారే... నడుస్తోంది**

ఏ రాష్ట్రమైనా శాసనసభ సమావేశాలు హాట్ హాట్ గా సాగుతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం దానికి విరుద్ధంగా శాసనమండలి సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమైన చర్చ జరిగే సమయంలో ఎక్కువగా అన్ని న్యూస్ ఛానెళ్లలో లైవ్ ఇస్తాయి. కానీ ఇప్పుడు ఏపీ అసెంబ్లీ లైవ్ కనిపించడం చాలా తక్కువగా కనిపిస్తుంది. ఎక్కువగా శాసనమండలి సమావేశాలు మాత్రమే ఫోకస్ అవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం శాసనసభలో ప్రతిపక్షం లేకపోవడం. శాసనమండలిలో విపక్షం ఉండటమే. అందుకే శాసనమండలిలో చర్చలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరుగుతుంది. అసెంబ్లీ సమావేశాలు మాత్రం సజావుగానే సాగుతున్నా మామూలుగానే సాగిపోతున్నాయి. అందుకే దానిపై ప్రజల్లోనూ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గత ఎన్నికల్లో వైసీపీ కేవలం పదకొండు స్థానాల్లో మాత్రమే గెలిచింది. దీంతో తమకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు రామని వైసీపీ చెబుతుంది. పది శాతం సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుందని, పద్దెనిమిది సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పార్టీ అంటోంది. దీంతో వైసీపీ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తో సహా శాసనసభ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో అసెంబ్లీలో ఉన్నది మూడు పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులు కూటమి ప్రభుత్వంలోని వారే కావడంతో అర్ధవంతమైన చర్చలు జరుగుతున్నాయి కానీ, ఆసక్తి లేదంటున్నారు.శాసనమండలిలో మాత్రం వైసీపీ బలంగా ఉంది. అందుకే శాసనమండలి సభ్యులు సమావేశాలకు హాజరవుతున్నారు. అక్కడ వాయిదా తీర్మానాలు ఇవ్వడం నుంచి ప్రజా సమస్యలపై చర్చించేందుకు శాసనమండలి వేదికగా మారింది. శాసనమండలి వైసీపీ పక్ష నేతగా బొత్స సత్యనారాయణ ఉన్నారు. దీంతో పాటు సభ్యులందరూ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, తల్లికి వందనం వంటి సమస్యలను ప్రస్తావిస్తున్నారు. దీంతో శాసనమండలిలో మంత్రులకు, వైసీపీ సభ్యులకు వాదన రసవత్తరంగా సాగుతోంది. శానసభకు కూడా వైసీపీ వచ్చి కనీసం వాయిదా తీర్మానాలు ఇచ్చి వాటిని తిరస్కరించిన తర్వాత వాకౌట్ చేసి వెళ్లిపోతే మంచిదన్న సూచనలు మేధావుల నుంచి వస్తున్నాయి.

## దసరా తర్వాత ఫీల్డ్ లోకి...

విజయవాడ, సెప్టెంబర్ 15 సీపీ అధినేత వైఎస్ జగన్ దసరాకు ముందు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఈ మేరకు పార్టీ వర్గాలు జగన్ తీసుకునే నిర్ణయంపై ఆసక్తిగానూ, ఉత్కంఠగానూ ఎదురు చూస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించింది. వైఎస్ జగన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జప్రారంభం కావడంతో ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశముంది. గత పదిహేను నెలల నుంచి కూటమి ప్రభుత్వం వైఫల్యం, సూపర్ సిక్స్ హామీల అమలులో లొసుగులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. . దీంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అయితే అన్నింటికంటే ముఖ్యమైనది జగన్ తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాల విషయంలోనూ జగన్ ఈ సమావేశంలో చర్చించే అవకాశముందని అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రావడం లేదని కానీ జీతాలను తీసుకుంటున్నారని, స్పీకర్ దగ్గర నుంచి అందరూ విమర్శిస్తున్న నేపథ్యంలో జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. అయితే రాజీనామాలకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రం సిద్ధంగా లేరని కూడా ఒక వాదన నడుస్తుంది. ఎందుకంటే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని ఉప ఎన్నికల్లో ఎదుర్కొనడం కష్టమవుతుందని, అందుకు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఉదాహరణ అని పలువురు నేతలు అంటున్నారు. మరొకవైపు జగన్ ఈ సమావేశంలో రాజీనామాల విషయంలో చర్చించే అవకాశముండదని సీనియర్ నేతలు చెబుతున్నారు. అది ప్రచారం మాత్రమేనని, అయితే ఆయన జనంలోకి వెళ్లేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికే ఈ సమావేశాన్ని పెట్టారని అంటున్నారు. అందుకే అందరి అభిప్రాయాలను తెలుసుకోవడానికే ఈ సమావేశానికి వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలను ఆహ్వానించార. సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరినట్లు అంటున్నారు. రాష్ట్రంలో జగన్ పర్యటనపై ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశముందని చెబుతున్నారు.

## ఐదు నియోజకవర్గాలకే కోనసీమ

కాకినాడ, సెప్టెంబర్ 15,వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగింది. ఈ పునర్విభజనతో ఏర్పడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పుడు మరిన్ని మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ముందు నుంచి మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో కొంత భాగాన్ని తూర్పుగోదావరి జిల్లాలోను, కాకినాడ జిల్లాలోనూ కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. తాజాగా ఏకంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలను తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో కలిపాలన్న డిమాండ్ ఊపందుకుంది..

దీనికనుగుణంగా కూటమి ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోండగా మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మార్పులు ఖాయమనే సంకేతాలు గట్టిగానే ఉన్నాయి. మండటపేట నియోజకవర్గంలో పలు ప్రాంతాలన్నీ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురానికి అత్యంత దూరం. అయితే ఇక్కడ ప్రాంత ప్రజలు తమకు అత్యంత సమీపంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి కలపాలన్న డిమాండ్ మొదటి నుంచి వినిపిస్తున్నారు. ఈ తరహా డిమాండ్ ముఖ్యంగా మండపేట నియోజకవర్గంలోని కేశవరం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా వినిస్తోంది. ఆలమూరు మండల పరిధిలోకి వచ్చే బడుగువాని లంక ప్రాంతంలో కూడా ఈతరహా డిమాండ్ వినిపించింది.. ఇది కొత్తపేట నియోజకవర్గ పరిధిలోనిది గనుక ఆ అవకాశం లేదనే చెప్పాలి. అయితే ఇటు రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే పలు ప్రాంతాలన్నీ కాకినాడకు అత్యంత సమీపం.. ఈ ప్రాంతాలనుంచి కాకినాడ వెళ్లాలంటే కేవలం 5 నుంచి 10 కిలోమీటర్ల దూరం మాత్రమే. అయితే వీరంతా కూడా కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం రావాలంటే గౌతమీ నదీపాయ దాటి రావాలి. లేదా పుదుచ్చేరి యానాం నుంచి అమలాపురం రావాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని పక్కజిల్లాలకు అత్యంత సమీపంలోని ప్రజలంతా ఈ డిమాండ్‌ను జిల్లాల పునర్విభజన నాటి నుంచి వినిపిస్తున్నారు..

ఇటువంటి ఇబ్బందుల ఉన్నందున ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే తాళ్ల రేవు మండలాన్ని కాకినాడ జిల్లాలోకి చేర్చారు. మూడు జిల్లాల్లో కేవలం ఈ ప్రాంతం మాత్రమే నియోజకవర్గంతో సంబంధం లేకుండా పక్క జిల్లాలోకి మార్చారు అధికారులు.

జిల్లాల పునర్విభజనలో కోనసీమ జిల్లాను అమలాపురం పార్లమెంటు పరిధినే జిల్లాగా నిర్ధారించిన పరిస్థితి ఉంది. అమలాపురం పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఏడు నియోజకవర్గాలున్నాయి. అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, రామచంద్రపురం, మండపేట.. ప్రస్తుతం రామచంద్రపురం కాకినాడ జిల్లాలో కలిపేందుకు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూర్తి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తున్నవారికి తన సంఘీభావం కూడా తెలియజేశారంటున్నారు.. ఇదిలా ఉంటే మండపేట నియోజకవర్గాన్ని కూడా తూర్పుగోదావరి జిల్లాలోకి మార్చేందుకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.. ఈయన కూడా అక్కడి ప్రజలకు త్వరలోనే ఈసమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది...

కూటమి ప్రభుత్వం కొలువతీరాక జిల్లాల పునర్విభజనలోజరిగిన లోపాలన్నింటిని సవరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.. ఇందులోభాగంగా ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఇప్పటికే పలువురి నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనల్ని సేకరించింది. త్వరలోనే గత లోటుపాట్లను సవరించడంతోపాటు మరికొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇదే జరిగితే కోనసీమ ప్రాంతం చిక్కిపోయే పరిస్థితి తప్పదు.. అంటే కోనసీమ జిల్లా ఇకపై అయిదు నియోజకవర్గాలకే పరిమితం కానుంది.. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో కలిసిపోయే పరిస్థితి కారణం నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే కానీ కొన్ని ప్రాంతాలు పక్క జిల్లాల్లోకి కలిపే అవకాశం లేదు. అందుకే కోనసీమ జిల్లాను అయిదు నియోజకవర్గాలకే పరిమితం చేసి పార్లమెంటు పరిధిని మాత్రం కదిపే అవకాశం లేనందున దాన్ని అలానే కొనసాగిస్తారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

## వాళ్ల బలహీనతే...వీరి బలం

విశాఖపట్టణం, సెప్టెంబర్ 15, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేసినందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శాసనమండలిలో అధికార పార్టీ తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతు పలికింది. ఇలా అనడం కన్నా మద్దతు పలకాల్సిన పరిస్థితిని తెలుగుదశం పార్టీ సృష్టించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు, ప్రకటనలు చేయలేని పరిస్థితుల్లో వైఎస్ఆర్‌సీపీ ఉంది. అందుకే ఈ తీర్మానాన్ని వ్యూహాత్మకంగా ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం లభించేలా చేశారు. దీని వల్ల వైఎస్ఆర్‌సీపీ రాజకీయంగా ఓ మంచి ఆయుధాన్ని కోల్పోయింది. భవిష్యత్ లో ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనే అంశంపై విమర్శలు చేయలేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది ఏపీలో కీలక రాజకీయ అంశం. స్టీల్ ప్లాంట్ ను గతంలో కేంద్రం ప్రైవేటీకరణ చేయడానికి వేగంగా నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికల తర్వాత మారిన పరిస్థితుల్లో... ఎన్డీఏలో నెంబర్ 2గా ఉన్న టీడీపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని స్పష్టం చేసింది. టీడీపీ డిమాండ్ కారణంగా ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గింది. భారీగా ఆర్థిక సాయం ప్రకటించి ప్లాంట్ ను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండదని కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చెబుతోంది. కానీ కార్మికుల్లో, ఇతర రాజకీయ పార్టీల్లో మాత్రం సందేహాలు అలాగే ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ లో ఖర్చులు తగ్గించుకునేందుకు సిబ్బందిని తగ్గించడంతో పాటు వివిధ రకాల పొదుపు చర్యలు తీసుకుంటున్నారు. పలు విభాగాల్లో ప్రైవేటు సంస్థలకు బాధ్యతలు ఇస్తున్నారు. ఇవన్నీ ప్రైవేటీకరణ సంకేతాలేనని కాంగ్రెస్, వైసీపీ నేతలు విమర్శిస్తూ వస్తున్నారు. మండలిలలో ప్రైవేటీకరణ చేయనందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని వైసీపీ పక్ష నేతగా సమర్థించిన బొత్స సత్యనారాయణ కూ?డా ప్రైవేటీకరణ జరుగుతోందని అంటున్నారు. ఇటీవల ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా పాల్గొన్నారు. అలాంటి నేతకు శాసనమండలిలో తీర్మానానికి మద్దతివ్వాల్సిన పరిస్థితి కల్పించారు. ఇప్పుడు మండలిలో ప్రైవేటీకరణ జరగదని.. సంతోషం వ్యక్తం చేసి తీర్మానానికి మద్దతిచ్చి బయట ప్రైవేటీకరణ జరుగుతోందని రాజకీయం చేస్తే.. అందరూ ఆయన విశ్వసనీయతను ప్రశ్నిస్తారు. వైసీపీ అధినేత జగన్.. ఢిల్లీలో ఎన్డీఏకే బాసటగా ఉండాలనుకుంటున్నారు. ఏ బిల్లు పెట్టిన తనకు ఉన్న బలం మేరకు వైసీపీ ఎన్డీఏకు మద్దతు ఇస్తోంది. రాష్ట్రంలో ఎన్డీఏ ఉంది. రాష్ట్రంలో బీజేపీని ఏ మాత్రం విమర్శించడం లేదు. ఏపీలో ఉన్న ఎన్డీఏ కాని టీడీపీ అని..టీడీపీనే విమర్శిద్దామని ఆ పార్టీ నేత ధర్మాన ప్రసాదరావు ఇప్పటికే పిలుపునిచ్చారు. బీజేపీతో ఉన్న అవసరాలు, ఆ పార్టీని ధిక్కరిస్తే తనపై ఉన్న కేసుల అంశం ఊపందుకుంటుందన్న భయంతోనే జగన్ కేంద్రానికి మద్దతిస్తున్నారన్న అభిప్రాయం ఉంది. జగన్ ఉన్న పరిస్థితిని అడ్వాంటేజ్ గా తీసుకున్న టీడీపీ.. కేంద్రానికి ధన్యవాదాల తీర్మానం పెట్టి.. బొత్సతోనే మద్దతు ఇచ్చేలా చేసుకున్నారు. ఇకపై స్టీల్ ప్లాంట్ విషయంలో రాజకీయం చేసే అర్హతను వైసీపీ కోల్పోయినట్లయింది. బీజేపీని వ్యతిరేకించలేకపోతున్న వైసీపీ అధ్యక్షుడు జగన్ విధానాన్ని టీడీపీ అడ్వాంటేంజ్ గా తీసుకుని.. రాజకీయంగా నిర్వీర్యం చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది

## బీటెక్ రవికి పదవీ యోగం

కడప, సెప్టెంబర్ 25 కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. 2024 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించింది టిడిపి కూటమి. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం పై దృష్టి సారించింది. ప్రజల నుంచి సానుకూలత ఉంది. ఇదే ఊపుతో 2029 ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది కూటమి. అయితే ఎట్టి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడకుండా చూడాలని చూస్తోంది. అందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తుంది. ముఖ్యంగా రాయలసీమలో వైసీపీ పటిష్టం కాకుండా చూడగలిగితే టిడిపి అనుకున్నది సాధించగలుగుతుంది. అందుకే బలమైన నేతలను రాయలసీమలో నిలబెట్టాలని చూస్తోంది. అందులో భాగంగా పులివెందులకు చెందిన బీటెక్ రవికి ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తోంది. ఇటీవల పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో తన భార్యను గెలిపించుకోవడంలో కీలక పాత్ర పోషించారు బీటెక్ రవి.వైయస్ కుటుంబానికి వ్యతిరేకంగా నిలవడంలో బీటెక్ రవి(దూకుడుగా ఉంటారు. తొలిసారిగా 2011లో జరిగిన పులివెందుల ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు బీటెక్ రవి. 2017లో వైయస్ వివేకానంద రెడ్డి పై స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించారు. వైసిపి హయాంలో శాసనమండలిలో ఎమ్మెల్సీగా ఉన్న నారా లోకేష్ పై అధికార పార్టీ మాటల దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టారు బీటెక్ రవి. అలా నారా లోకేష్ కు దగ్గర అయ్యారు. ప్రతికూల పరిస్థితుల్లో సైతం పులివెందుల నియోజకవర్గంలో పట్టు బిగించారు. పులివెందుల జడ్పీటిసి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా చేయడంలో బీటెక్ రవి సక్సెస్ అయ్యారు.

# రూ 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

పనుల ప్రగతిని రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్న మంత్రులు
పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులి.
పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం
వరంగల్ NIT నిపుణులతో నాణ్యతా పరీక్షలు
రెండు వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ









రిటైనింగ్ వాల్ పనులు పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉదృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపు కి గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌళిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ( Catchment area) నుండి గరిష్టంగా 10 వేల క్యుమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మద్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగు కు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.

మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల %=ఖ్రుఱअఱअస్త్ర ఖ్రుశ్రీశ్రీ% నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రిటైనింగ్ వాల్ తో పాటు, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ %చీ×ు% నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది.

Retaining wall పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ %&% సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు.

ఖమ్మం అర్బన్ మండలం లో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. నిర్వాసితులకు పరిహారంతో పాటు, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది.





మున్నేరు రీటైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# రెడ్ బుక్ వర్సెస్ డిజిటల్ బుక్

విజయవాడ సెప్టెంబర్ 15, వైసీపీ శ్రేణుల్లో డిజిటల్ బుక్ యాప్ జోష్ నింపుతోంది. మంత్రి నారా లోకేశ్ రెడ్‌బుక్‌కు కౌంటర్‌గా డిజిటల్ బుక్ ప్రారంభిస్తామని ఆ మధ్య మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇవాళ తాడేపల్లిలో నిర్వహించిన వైసీపీ కీలక సమావేశంలో డిజిటల్ బుక్ యాప్‌ను వైఎస్ జగన్ లాంచ్ చేయడం విశేషం.కూటమి నాయకులు, కార్యకర్తలు, పోలీస్, ఇతర ప్రభుత్వ అధికారులు అధికారాన్ని అడ్డు పెట్టుకుని వేధిస్తే, వాళ్ల వివరాలన్నింటినీ డిజిటల్ బుక్ యాప్‌నకు పంపాలని జగన్ కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టమని, చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని మరోసారి జగన్ హెచ్చరించారు. అన్యాయానికి గురైన కార్యకర్తలు డిజిటల్ బుక్ ఉపయోగించుకోవాలన్నారు జగన్. అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలను పెట్టి దర్యాప్తు జరిపిస్తామన్నారు. సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామన్నారు జగన్. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలను పెట్టి దర్యాప్తు జరిపిస్తామని.. చట్టం ముందు నిలబెడతామని జగన్ పేర్కొన్నారు.అలాగే కూటమి పాలనలో ఇబ్బందిపడిన, పడుతున్న ప్రతి ఒక్కరికీ అండగా వుంటామని, అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెడ్‌బుక్ తీవ్ర వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. ఏపీలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని, ప్రత్యర్థులపై వేధింపులు పతాక స్థాయికి చేరాయని వైసీపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. అయినప్పటికీ మంత్రి నారా లోకేశ్ వెనక్కి తగ్గలేదు. పైగా రెడ్‌బుక్‌కు ప్రజానుమతి వుందని ఆయన పదేపదే చెబుతున్నారు. ఎన్నికలకు ముందు రెడ్‌బుక్ రాయడం మొదలు పెట్టానని, అధికారంలోకి వచ్చిన తర్వాత అంతుచూస్తానని హెచ్చరించడాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు.ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టడంతో రెడ్‌బుక్‌కు ప్రజల ఆమోదం వుందని ఆయన ప్రచారం చేసుకోవడం గమనార్హం. దీనికి కౌంటర్‌గా వైసీపీ ఏకంగా డిజిటల్ బుక్‌నే తెరిచింది. రెడ్‌బుక్ అనేది కేవలం లోకేశ్ మాత్రమే రాసుకున్నది. కానీ డిజిటల్ బుక్‌లో ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకుడు తమకు జరిగిన అన్యాయాన్ని, వేధింపుల్ని రికార్డ్ చేయనున్నారు. గ్రామస్థాయి మొదలుకుని, రాష్ట్రస్థాయి నాయకత్వం వరకూ కూటమి పాలనలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రతి ఒక్కరూ తమ బాధను నిక్షిప్తం చేయనున్నారు.ఇదిలా వుండగా, పలువురు నాయకులు జగన్‌ను నేరుగా ఒక ప్రశ్న అడిగినట్టు తెలిసింది. ఒకవేళ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, తమను ఇబ్బంది పెట్టిన వాళ్లంతా తిరిగి పార్టీలోకి వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారని తెలిసింది. జగన్ స్పందిస్తూ, అలాంటి వాళ్లు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) ను పార్టీ నాయకుల నుంచి తీసుకోవాల్సి వుంటుందని స్పష్టం చేసినట్టు తెలిసింది

అప్పట్లో లోకేష్ రెడ్ బుక్..

టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలను వెంటాడింది వైసీపీ ప్రభుత్వం. చివరకు కుప్పంలో చంద్రబాబును సైతం విడిచిపెట్టలేదు. యువగళం ప్రారంభించిన లోకేష్ కు అడుగడుగునా చుక్కలు చూపించారు. అయినా వెనక్కి తగ్గని లోకేష్ ఒక రెడ్ బుక్ తో కనిపించేవారు. ఈ క్రమంలో యువగళం ముగింపు సభలో రెడ్ బుక్ పై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. వైసీపీ హయాలో టీడీపీ శ్రేణులను ఇబ్బందిపెట్టిన ప్రతిఒక్కరి పేర్లు రాసుకుంటున్నానని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ బుక్ కు ఎనలేని ప్రాధాన్యం దక్కింది. ఎందుకంటే వైసీపీ నేతల వరుస అరెస్టులుతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైసీపీ ఆరోపించడం ప్రారంభించింది.

డిజిటల్ బుక్ ఆవిష్కరణ

అయితే రెడ్ బుక్ మాదిరిగా మనం కూడా ఒక బుక్ రాసుకొందామని వైసీపీ నేతలు కోరడంతో డిజిటల్ బుక్ ప్రారంభించారు జగన్. ఈ రోజు తాడేపల్లిలో పార్టీ నాయకుల సమావేశంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు జగన్. ప్రతిఒక్కరి వివరాలు డిజిటల్ బుక్ లో రాయాలని.. ఆధారాలుంటే నమోదు చేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సప్త సముద్రాల అవతల ఉన్నా తెచ్చి శిక్షిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తగ్గేదేలే..వదిలేదిలే అంటూ తేల్చిచెప్పారు. వైసీపీ కార్యకర్తల జోలికి వచ్చిన వారిని విడిచిపెట్టమని హెచ్చరించారు. జగన్ హెచ్చరికలను వైసీపీ సోషల్ మీడియా విభాగం వైరల్ చేస్తోంది.

# ఉప్పాడలో ఏం జరుగుతోంది

రాజమండ్రి సెప్టెంబర్ 25, గోదావరి జిల్లాలో మత్స్యకారులు ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా కాకినాడ ఉప్పాడ తీరంలో రసాయన వ్యర్థాలతో మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతోందని.. మత్స్య సంపద అంతరించి పోతుందనే భయంతో పెద్ద ఎత్తున ఆందోళన బాటపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి లక్ష యాభై వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు కలుగజేసుకొని వారి ఆందోళనను విరమింప చేశారు. అయితే గోదావరి జిల్లాలో ఇలా మత్స్యకారులు రహదారుల పైకి రావడం ఆందోళన కలిగించింది.ఉప్పాడ నుంచి అద్దరిపేట వరకు సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. గతంలో అపారమైన మత్స్య సంపద చిక్కేది. కానీ ఇప్పుడు ఆశించిన స్థాయిలో చేపలు వలలు చిక్కడం లేదు. ఒకప్పుడు రాత్రి వేటకు వెళ్లి తెల్లారేసరికి వలలో కుప్పలు కుప్పలుగా చేపలు పడేవి. ఇప్పుడు చేపలు చిక్కకపోవడంతో మత్స్యకారులు ఉపాధికి దూరమయ్యారు. అయితే దీనంతటికీ కారణం తీరంలో ఉన్న రసాయన పరిశ్రమలేనని తెలుస్తోంది. భారీ ఔషధ తయారీ పరిశ్రమలు, ల్యాబ్లు తీర ప్రాంతంలో ఉన్నాయి. అవి విడిచి పెట్టే వ్యర్థాలతోనే సముద్రంలో నీటి రంగు మారిపోతోందని.. అందుకే చేపలు వలలకు చిక్కడం లేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు వలలో పడిన చేపలతో తమ కుటుంబాలు సుఖంగా జీవించేవని.. ఇప్పుడు ఉపాధి లేక అప్పులు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మత్స్యకారులు.అయితే తీర ప్రాంతం వెంబడి మత్స్యకారులు ఇప్పుడు రోడ్డు ఎక్కడంతో ఏదో ఉద్యమంలా మారే అవకాశం ఉంది. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. సముద్రం విషం గా మారిందని.. మమ్మల్ని రక్షించేది ఎవరు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ సమస్యపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ సమస్యపై అధ్యయనానికి కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంతో పాటు జీవనోపాధి మెరుగుదల, వీరప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఈ కమిటీ దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ కమిటీ నివేదికల ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అయితే తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడ మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండో రోజు కూడా కొనసాగుతున్నాయి.

## ఎల్ అండ్ టీ ఔటేనా...

హైదరాబాద్, సెప్టెంబర్ 25, హైదరాబాద్ మెట్రో రైలుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తరచూ బెదిరింపులకు దిగుతున్న ఎల్ అండ్ టి సంస్థను మెట్రో రైలు కార్పొరేషన్ నుంచి తప్పించాలని భావిస్తున్నారు. ఇప్పటికే మెట్రో రైలు ఎండీగా ప్రారంభం నుంచి పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని తప్పించి ఆయన స్థానంలో మరొకరిని నియమించడంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఎల్ అండ్ టి సంస్థ చేతులో మెట్రో రైలు ఉంటే తాము అనుకున్నట్లుగా నగరంలో విస్తరణ జరగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. అందుకే త్వరలోనే ఎల్ అండ్ టి సంస్థ కు హైదరాబాద్ మెట్రో రైలు బాధ్యతలను తప్పించాలని ఆయన నిర్ణయించినట్లు అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతుంది.2017లో ప్రారంభమైన... హైదరాబాద్ లో మెట్రో రైల్ 2017లో ప్రారంభమైంది. 29.14 కి.మీ. ఫేజ్-1 నెట్‌వర్క్‌ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. అంటే దాదాపు ఎనిమిదేళ్ల నుంచి ఆ సంస్థ మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. అయితే తరచూ తమకు నిర్వహణలో నష్టాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఛార్జీలు పెంచుకునేందుకు కూడా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. అలాగే పార్కింగ్ స్థలాల వద్ద కూడా రుసుము పెంచింది. అయినా సరే ఎల్ అండ్ టి సంస్థ తరచూ నష్టాలు వస్తున్నాయని చెబుతూ తమను బెదిరిస్తుందన్న భావనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ పీపీపీ మోడల్‌లో నిర్మాణం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కొంత వాటా ఉంది. హైదరాబాద్ మెట్రో రైలులో రోజుకు ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నప్పటికి ఏడాదికి ఆరు వందల కోట్ల నష్టం వస్తోందని ఆ సంస్థ చెబుతుంది. తెలంగాణ ప్రభుత్వం ఆ సంస్థ వాటా మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్న ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుంది. లేదంటే మరొక ప్రముఖ సంస్థకు అప్పగించాన్న యోచనలోనూ ప్రభుత్వం ఉంది. ఎల్ అండ్ టీ ఎదుట ప్రభుత్వం రెండు ఆఫర్స్ పెట్టినట్లు సోషల్ మీడియాలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతోంది. మొదటిది 15,000 కోట్లకు ఎల్ అండ్ టి నుంచి వాటాలను కొనుగోలు చేయడం ఒకటి. ఇందులో 13,000 కోట్ల లోన్ ట్రాన్స్‌ఫర్, .2,000 కోట్ల నగదు చెల్లింపు ఉంటుంది. రెండవది ఎల్ అండ్ టి ప్రైవేట్ గా తన వాటాలు అమ్మేసుకోవడానికి అవకాశం కల్పించడం. ఈ రెండింటిని ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తున్నట్లు సమాచారం. రెండో ప్రతిపాదనకే ఎక్కువ అవకాశాలున్నాయని అంటున్నారు.

# వేములవాడలో బిజెపి ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బిజెపి పట్టణ శాఖ శ్రేణులు.


ఈ సందర్భంగా బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఆయన ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడిగా మరియు భారతీయ జనతా సంఘ ఉపాధ్యక్షుడిగా ఉంటూ శామ్ ప్రకాష్ ముఖర్జీ మరణం అనంతరం ఆపద సమయంలో పార్టీ అధ్యక్షుడిగా సేవలందించి భారతదేశానికి బిజెపి సేవలందించేందుకు పునాదులు వేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ, ఆయన అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో కన్వీనర్ పిన్నింటి హనుమాన్లు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పండిట్ గా తాను చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. రేగుల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయన పుట్టుక దేశానికి గర్వ కారణమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జువ్వాది శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి కిరణ్, బిల్లా కృష్ణ, మంత్రి రమేష్, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త వైన్ షాప్స్ టెండర్స్ డ్రా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 25:**తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కొత్త వైన్ షాప్స్ టెండర్స్ 2025-27 కు సంబంధించిన మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ కు సంబంధించిన 118 దుకాణాలకు గాను 101 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కి, 11 గౌడ కులస్తులకు , 5 షెడ్యూల్డ్ కులాలకు మరియు 1 షెడ్యూల్డ్ తెగలకు , అదేవిధంగా మల్కాజిగిరి యూనిట్ కు సంబంధించిన 88 దుకాణాలకు గాను 68 దుకాణాలను ఓపెన్ కేటగిరీ కు, 12 గౌడ కులస్తులుకు, 7 షెడ్యూల్ కులాలకు, 1 షెడ్యూల్ తెగలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో తీసిన డ్రా ద్వారా కేటాయించడం జరిగింది.. ఈ కార్యక్రమము లో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ మరియు మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్ ల జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



# మాకు న్యాయం చేయండి

### రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు
### పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?
### విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మీ




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని ఇంటూరి ధనలక్ష్మీ ఆరోపించారుఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మీ మాట్లాడుతూ అక్టోబర్ 14 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు డీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని వేడుకుంది యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు

# కీర్తి పురస్కారం అందుకున్న వురిమళ్ల సునంద



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద తెలుగు యూనివర్శిటీ ప్రకటించిన కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు హైదరాబాద్‌లోని నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన బుధవారం సాయంత్రం జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ సభలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, పట్టణ పర్యావరణ ప్రాంతీయ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఎస్.భూపతిరావు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదాత భైరగోని శ్రీనివాస్ గౌడ్ అసిస్టెంట్ డైరెక్టర్ విస్తరణ సేవా విభాగం రింగు రామమూర్తి చేతుల మీదుగా సునంద కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ విభాగంలో సునందకు పురస్కారం ప్రకటించారు. ఇటీవలనే భద్రాది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి మాజీ మంత్రి పువ్వాడ

### ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు పెట్టాలంటే భయపడుతుంది
### ఇచ్చిన అబద్దపు హామీలు నెరవేర్చలేక కాలం గడుపుతూ కేసీఆర్ పై నిందలు

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం నియోజకవర్గం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం మమత క్యాంపస్ నందు అజయ్ కుమార్ ఇంటి వద్ద జరిగింది ఈ సందర్భంగా మాజీ









మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారురేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేక రైతులకు పనిలేక లైన్లో నిలబడుతున్నారని

ఆడవాళ్లు సైతం చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం ఎదురుచూపులు చూస్తుంటే వారిని అవహేళన చేస్తున్నారు ఈ రేవంత్ రెడ్డి ఇచ్చిన అబద్ధపు హామీలు ఏమి నెరవేర్చలేక కేసీఆర్ గారిని తిట్టడం లేదంటే కాళేశ్వరం మీద కమీషన్ వేసి ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాళేశ్వరం కూలిపోయింది అని చెప్పి మళ్ళీ హైదరాబాద్ కు కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తానని శంకుస్థాపనలు చేస్తున్నాడు రైతులకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బంధు,నిరుద్యోగ భృతి 4వేల పెంక్షన్ ఆడపిల్లలకు స్కూటీలు కల్యాణలక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతున్నాడు ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలకు రైతులకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు మనిషి అన్న తర్వాత ప్రతి ఒక్కరికి ఏదొక సమస్య వస్తుంటుంది దానికి కొంతమంది నన్ను ఎదుర్కోలేక ఖమ్మంలో పోటీచేయ్యడు ఇక రాడు అని తప్పుడు ప్రచారాలతో శునకానందం పొందుతున్నారు రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ గారిని సీఎంగా చేసే వరకు మరలా కేటీఆర్ ని సీఎంగా చూసే వరకు నాకేమి కాదు నేను ఇక్కడే ఉంటా మీకు అండగా ఉంటా అని అన్నారు ఈకార్యక్రమంలో నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి నగర అధ్యక్షులు పగడాల నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ కమర్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మండల అధ్యక్షులు వీరు నాయక్ మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి నాయకులు మెంతుల శ్రీశైలం

అమరగాని వెంకన్న హరిప్రసాద్ లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీస్ కుటుంబాలకు ఉచిత ఈఎన్టి వైద్య పరిక్షలు పోలీస్ కమిషనర్



**ఖమ్మం సెప్టెంబర్ 25 (ప్రజాబలం బ్యూరో)** ప్రవీణ్ ఈఎన్ టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి ముక్కు, గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురువారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం ఈఎన్టీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి, ముక్కు, గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా



వైద్య నిపుణుల సలహా, సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు. సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి విజయబాబు ఏఆర్ ఏసీపీ నర్సయ్య సుశీల్ సింగ్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు ఆర్ఐలు కామరాజు శ్రీశైలం సాంబశివరావు, నాగుల్ మీరా డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు


# బహిరంగ ప్రకటన

ఇందు మూలంగా తెలియచేయటం ఏమనగా నేను మహమ్మద్ షకుర్ అహ్మద్, తండ్రి మహమ్మద్ మస్తాన్, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, నేను జూన్ 21- 2022 సంవత్సరంలో శాహజ బేగం నుండి, గ్రామం,అనంత సాగర్, మండలం కొండాపూర్, సంగారెడ్డి జిల్లా,తెలంగాణలో ఉన్న 150 గజాలు ఇల్లు కొనటం జరిగింది,2024 ఆగస్టు నెలలో ఇల్లు సర్దుబాటులో ఇంటి (6238/2022) గల ఒరిజినల్ డాక్యుమెంట్ కనపడకుండా పోయాయి, అని తెలియచేయుచున్నాను.

ఇట్లు.
మహమ్మద్ షకుర్ అహ్మద్, తండ్రి మహమ్మద్ మస్తాన్,
చిరునామా.
ఇంటి సం 2/107, ఆమ్లాపూర్, బీదర్, కర్ణాటక
ఫోన్:9642549560.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## తహసిల్దార్ కార్యాలయం నుండి వచ్చే ప్రతి ఫైల్ నిర్ణీత ప్రొఫార్మాలో పంపాలి.

## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

## ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట, వెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పి ప్రావీణ్య, రెవెన్యూ అధికారులను ఆదేశించారు ఆదేశించారు. గురువారం జిల్లా లోని ఆర్ డి ఓ లు, తహశీల్దార్ల తో కలెక్టరేట్ సమావేశమందిరంలోభూభారతి అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నిర్ణీత ప్రొఫార్మాలో అవసరమైన పూర్తి వివరాలు జత చేసి తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయానికి ఆర్డిఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ కు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు . నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు.సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సంబంధిత స్థలాలను పరిశీలించి విచారణ జరపాలని అధికారులకు సూచించారు. వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, జీఐఎస్ ఆధారిత సర్వే డిజిటైజేషన్ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసి, భూ రికార్డులను పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదా బైనామాలు కు సంబంధించి పూర్తి వివరాలతో వచ్చిన దరఖాస్తు అన్నిటికి సంబంధించిన ఫైళ్లను అన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు .కలెక్టరేట్ వచ్చిన ఫైళ్లను కలెక్టరేట్ కు సంబంధించి సెక్షన్ అధికారులు క్షుణ్ణంగా సెక్షన్ అధికారులు వచ్చిన ఫైల్ కు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ఫైల్ నోట్లు రాసి సిద్ధం చేయాలన్నారు . ఒకవేళ ఫైల్ రిజెక్షన్ అయితే ఎందుకు రిజెక్షన్ చేశాము, అన్న వివరాలు సైతం నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు . తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయాల నుండి వచ్చిన ఫైళ్లను జిల్లా స్థాయిలో రూపొందించిన నిర్ణీత ప్రొఫార్మ ప్రకారం సంబంధిత ఫైల్స్ రానున్న 15 రోజుల్లో భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం భూభారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి / జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా , అందోల్ ఆర్డీఓ పాండు ,సంగారెడ్డి ,జి.రాజేందర్ ,జిల్లా లోని తహసీల్దార్లు పాల్గొన్నారు .

# సంగారెడ్డిలో ఘనంగా ప్రపంచ బధిరుల వారోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి.భవాని చంద్ర సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి శ్రీమతి బి.సౌజన్య మాట్లాడుతు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల చివరి వారాన్ని "ప్రపంచ బధిరుల వారోత్సవం"గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, ప్రపంచ బధిరులవారం ని ప్రభుత్వ ఆసుపత్రి,సంగారెడ్డి నందు నిర్వహించడం జరిగింది.



ఈ వారోత్సవం ముఖ్య ఉద్దేశ్యం బధిరుల హక్కులు, అవసరాలు, ప్రతిభ, సమస్యలపై సమాజానికి అవగాహన కల్పించడం అని తేలిపారు,మనలో చాలామంది బధిరుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోలేకపోతాం. వినలేకపోవడం ఒక శారీరక లోపం అయినప్పటికీ, అది జీవితంలో విజయాలను ఆపలేదని అనేకమంది బధిరులు తమ ప్రతిభతో నిరూపించారు. క్రీడలు, కళలు, ఉద్యోగాలు, శాస్త్ర విజ్ఞానం వంటి రంగాలలో వారు విశేషంగా రాణిస్తున్నారు అని తేలిపారు,ఈ వారోత్సవం ద్వారా మనం గుర్తించవలసిన విషయం ఏమిటంటే %-% బధిరులు మన సమాజంలో భాగమే, వారు కూడా సమాన గౌరవం, అవకాశాలు పొందే హక్కు కలిగి ఉన్నారు,బధిరులకు సరైన విద్యా అవకాశాలు ఇవ్వడం,ఉద్యోగాల్లో వారికి తగిన సౌకర్యాలు కల్పించడం,వారి ప్రతిభను ప్రోత్సహించి,

ప్రేరణాత్మక వాతావరణం

సృష్టించడం,సైన్ లాంగ్వేజ్ పట్ల ఆవగాహన పెంచడం,ప్రపంచ బధిరుల వారోత్సవం మనందరికీ ఒక సామాజిక బాధ్యత గుర్తు చేస్తుంది. వినలేకపోవడం ఒక పరిమితి మాత్రమే, కానీ అది వారికి సమాన హక్కులు,గౌరవం దక్కకుండా చేసే కారణం కాదు.చివరగా,మనం అందరం ఒకటే అన్న భావనతో ముందుకు సాగి, బధిరులకు తోడుగా నిలిస్తేనే ఈ వారోత్సవం యొక్క అసలు అర్థం నెరవేరుతుంది అని తేలిపారు,మరియు ఈఎన్ టి డిపార్ట్మెంట్ వారు పిల్లలతో ఆటలు ఆడించి వారికి బహుమతులు ఇప్పించటం జరిగింది.మరియు జడ్జి మాట్లాడుతు అందరు చట్టం పై అవగాహన కలిగి ఉండాలనీ ,వీరికి కావాల్సిన న్యాయ సహాయం మా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందిస్తోంది.న్యాయ సాయం కావాల్సిన వాళ్ళు మా సంస్థ ని సంప్రదించవచ్చు అని తేలిపారు.ఈ సదస్సు నందు న్యాయమూర్తి శ్రీమతి బి.సౌజన్య ,డిప్యూటీ డి ఏం మరియు శ్రీ.శశాంక్,ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ.మురళీకృష్ణ ,ఆర్ ఏం ఓ రవి, ఈఎన్ టి డాక్టర్ భవ్య ,తల్లిదండ్రులు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడంలో సంగారెడ్డి నియోజకవర్గం రెండో స్థానంలో ఉంది,కొండాపూర్, కంది, సంగారెడ్డి టౌన్, సంగారెడ్డి మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు.

మొత్తం: 61 చెక్కులు వాటి విలువ రూ.1428500 సదాశివపేట క్యాంపు కార్యాలయ ఆవరణలో సదాశివపేట పట్టణం, మండలానికి చెందిన మొత్తం 21 చెక్కులు వాటి విలువ 5,08,000,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మధ్యవర్తులు లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి,అధికారం లేకున్న నేను సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యను నా సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి,కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది,అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతూ మోసం చేసింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు,కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొండల్ రెడ్డి, పాండు పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్,చక్రపాణి, వివిధ మండలాల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# సంగారెడ్డిలో అటుకుల బతుకమ్మ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక గా నిలిచిందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు.గురువారం కలెక్టరేట్ లోనిర్వహించిన అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై,పూలతో అలంకరించి గౌరమ్మ కు పూజలు చేసి అటుకుల బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు ,పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు,ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు,బతుకమ్మ పండుగ లో ప్రధానంగా పూలతో గౌరమ్మను పూజించడం ప్రత్యేకత అని ,ఇతర పండుగల మాదిరి నైవేద్యాల కంటే పూలనే దేవతారాధనకు సమర్పించడం బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే అటుకుల బతుకమ్మ లో కలెక్టర్, చిన్నారులు, మహిళలతో కలిసి పాటలు పాడి,



ఆటలాడి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జెడ్పి సీఈవో స్వప్న,డిపిఓ సాయిబాబా,కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి ,పంచాయతీ రాజ్ శాఖ మహిళా ఉద్యోగులు,చిన్నారులు,ఇతరశాఖల మహిళా ఉద్యోగులు తదితర పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25** : జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి.,గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి.లకు 11,22, 26,36,42,45,61,64, 65, 67 నంబర్లు గల దుకాణాలు,గౌడ కులస్తులకు 9,13,29, 31,37,59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవపేతంగా రాజశ్యామలాదేవి పూజా కార్యక్రమం.

## ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ పట్టణంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో, దాతల సహకారంతో మొట్టమొదటిసారిగా దసరా నవరాత్రుల సందర్భంగా రాజ్యశ్యామలాదేవి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మంచాల సౌజన్య-రాజశేఖర్, మహిళ కమిటీ కన్వీనర్ యాదా సంతోష్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై అమ్మవారికి నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకు వాసవి మాత దేవాలయం నుండి పల్లకి ద్వారా శ్రీనివాస కళ్యాణం మంటపానికి అమ్మవారిని ఘనంగా తీసుకొచ్చారు. ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రాజ శ్యామలాదేవి యంత్రస్థాపన, ప్రధాన కలశ స్థాపన జరిగాయి.



అనంతరం సామూహిక కుంకుమార్చన, కమలార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత అన్న ప్రసాదం వితరణ జరిపారు. సాయంత్రం 6:00 అమ్మవారికి సహస్ర దీపాలంకరణ, బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాజశ్యామల దేవిని నవరాత్రుల్లో ఆరాధించడం వలన సకల శత్రు బాధలు, దృష్టి దోషాలు, తొలగి సంపూర్ణ ఆరోగ్యం, ఐశ్వర్యం లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య కుల బాంధవులు, పెద్ద సంఖ్యలు అన్ని వర్గాల మహిళామణులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వరాలయంలో శివలింగాన్ని ఆలింగనం చేసుకున్న వానరం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వరాలయంలో అనుకోని ఘటన చోటుచేసుకుంది. భీమేశ్వరాలయ గర్భాలయం ముందు ఉన్న నవగ్రహాల విగ్రహాలలో ఉన్న శివలింగాన్ని ఒక వానరం గురువారం రోజున ఆలింగనం చేసుకొని కొంత సమయం పాటు అలాగే ఉండిపోయింది. ఆ దృశ్యాన్ని చూసిన భీమేశ్వరాలయంలోని భక్తులు ఆశ్చర్యంతో పాటు, భక్తి భావంలో మునిగిపోయారు. భక్తులు విన్నవించినట్లుగా, వానరం శివలింగాన్ని గట్టిగా ఆలింగణం చేసుకొని భక్తిపార్వశంలో మునిగి ఉన్నట్లుగా కనిపించింది అని తెలిపారు. కొంత సమయం ఆలయ ప్రాంగణంలో ఉన్న అందరి దృష్టిని ఆలరించిన ఈ సంఘటనను భక్తులు దైవ సంకేతంగా భావించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు ఈ అరుదైన దృశ్యాన్ని తమ తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించుకున్నారు. జంతువులు కూడా భగవంతుని కరుణలో మునిగి తేలుతాయని విశ్వాసాన్ని ఈ సంఘటన మన కళ్ళకు కట్టింది అని పలువురు రాజన్న భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఓజీ బ్లాక్ బస్టరేనా...

హైదరాబాద్, సెప్టెంబర్ 25, తెలుగు సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోలు వాళ్ళని వాళ్ళు స్టార్లుగా ఎలివేట్ చేసుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న విషయం మనకు తెలిసిందే. మరి ఇలాంటి క్రమంలోనే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లాంటి నటుడు ఒకప్పుడు వరుస సక్సెస్ లతో బాక్సాఫీస్ మీద దండయాత్ర అయితే చేశాడు. ఇక ఆయన ప్రస్తుతం చేస్తున్న సినిమాల విషయంలో కొంతవరకు తడబడతున్నట్టుగా తెలుస్తోంది. మరి ఏది ఏమైనా కూడా ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఓజీ సినిమా విషయంలో ఆయన చాలా వరకు జాగ్రత్తలు తీసుకున్నాడు. అందువల్లే ఈ సినిమా సగటు ప్రేక్షకుడి మెప్పించింది. ఇక మొదటి షో తోనే పాజిటివ్ టాక్ ను సంపాదించుకోవడంతో యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ లో ఉన్న ప్రేక్షకులందరు మొత్తం ఈ సినిమా చూడడానికి ఆసక్తి చూపిస్తున్నట్టుగా తెలుస్తోంది? ఇక ఈ సినిమాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇంట్రాడక్షన్ సీన్ చాలా అద్భుతంగా ఉంది. అలాగే ఇంటర్వెల్ లో ఒక హై మూమెంట్ అయితే ఇచ్చారు. అది ప్రేక్షకుడికి మైండ్ లో ఒక ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది.ఇక ఇంటర్వెల్ తర్వాత పోలీస్ స్టేషన్ సీన్ , క్లైమాక్స్ సన్నివేశాలు ఈ సినిమా మొత్తానికి ప్లస్ పాయింట్స్ గా మారాయనే చెప్పాలి. ఇక మైనస్ పాయింట్స్ విషయానికి వస్తే ఈ సినిమా స్టోరీని చాలా డ్రాగ్ చేసి చెప్పారు. అందువల్ల సినిమాలో చాలాసేపటి వరకు మనకు పవన్ కళ్యాణ్ అయితే కనిపించడు. దానివల్ల సినిమా చూసే ప్రేక్షకులకు కొంతవరకు బోరు కలిగించే అవకాశాలైతే ఉన్నాయి.ఇక అలాగే సెకండాఫ్ లో ఒక్క హై మూమెంట్ కూడా సరిగ్గా పండలేదు. దానివల్ల సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన 20 నిమిషాల తర్వాత కొంతవరకు ఒక నిరాశ అయితే కలుగుతోంది? ఇక శ్రేయ రెడ్డి లాంటి మంచి నటిని పెట్టుకున్నప్పటికి ఆమె క్యారెక్టర్ ని పూర్తిస్థాయిలో వాడుకోలేదు.ఆమెను కనుక ఒక లేడీ శివంగి లాగా చూపించినట్టయితే మాత్రం సినిమా మీద ఇంకాస్త ఇంపాక్ట్ అయితే వచ్చేది? అయితే సుజిత్ చాలా డిఫరెంట్ టేకింగ్ తో ఈ సినిమాని ముందుకు తీసుకెళ్లిన విధానం అయితే బాగుంది. మరి ఈ సినిమా లాంగ్ రన్ లో ఎన్ని వందల కోట్లను వసూలు చేస్తుంది అనేది తెలియాలంటే మాత్రం మరి కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే?

స్క్రీన్ టూ స్క్రీన్ షాట్.. అదుర్స్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇప్పటివరకు ఎవరికీ లేనటువంటి గొప్ప గుర్తింపును సంపాదించుకున్న నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్? ఆయన నుంచి ఒక సినిమా వస్తుందంటే చాలు అతని అభిమానుల ఆనందానికి అవధులు ఉండవు? ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం గా తన పదవి బాధ్యతలను కొనసాగిస్తూనే సమయం దొరికినప్పుడు సినిమాలను చేసి తన అభిమానులను ఆనందపరచడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు.ఇక అందులో భాగంగానే ఆయన సుజీత్ డైరెక్షన్ లో చేసిన ఓజీ సినిమా ఈ రోజు రిలీజ్ అవుతున్న నేపథ్యంలో పలు చోట్ల నిన్న నైట్ నుంచే 'ఓజీ' సినిమా ప్రీమియర్స్ అయితే వేశారు.

**కథ**

అతడి పేరు ఓజాస్ గంభీర, అందరూ ముద్దుగా ఓజీ (పవన్ కళ్యాణ్) అని పిలుస్తారు. ఓజీ ఒక అనాథ. జపాన్‌లోని సమురాయ్ ల సమూహంలో పెరిగి పెద్దవాడై, అసాధారణమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను సొంతం చేసుకుంటాడు. ఊహించని పరిస్థితుల కారణంగా అతడు శరణార్థిగా ముంబైకి పయనమవుతాడు.ప్రయాణంలోనే ఓజీకి సత్య దాదా (ప్రకాష్ రాజ్) తారసపడతాడు. తన మనుషులను, ఆస్తులను ప్రమాదం నుంచి కాపాడిన ఓజీని సత్య దాదా సొంత కొడుకులా చూసుకుంటాడు. ముంబైలో ఓ పెద్ద పోర్ట్‌ను స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించిన సత్య దాదాకు ఓజీ నమ్మకమైన రక్షకుడిగా మారతాడు.అయితే, కొన్ని కారణాల వల్ల ఓజీ సత్య దాదాకు దూరమై, ఆ నగరాన్ని వదిలి వెళ్లిపోతాడు. పదేళ్లకు పైగా ముంబై వైపు కన్నెత్తి కూడా చూడడు.అలాంటి సమయంలో, ఓమి బవు (ఇమ్రాన్ హష్మి) అనే భయంకరమైన మాఫియా డాన్ రంగ ప్రవేశం చేస్తాడు. ఓమి బవు అడుగుపెట్టడంతో సత్య దాదా కుటుంబంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. దాదా స్థాపించిన పోర్ట్ వ్యాపారం ప్రమాదంలో పడుతుంది. తన దత్తత కుటుంబం కష్టాల్లో ఉన్న విషయం తెలుసుకున్న ఓజీ తిరిగి ముంబైకి రావాల్సిన పరిస్థితి తలెత్తుతుంది.ఇంతకీ ఈ ఓమి బవు ఎవరు? అతని అసలు లక్ష్యం ఏమిటి? ఓమి కారణంగా సత్య దాదాకు వచ్చిన కష్టాలు ఎలాంటివి? పదేళ్ల తర్వాత తిరిగి వచ్చిన ఓజీ? ఓమిని ఢీకొని గెలవగలిగాడా? తన కుటుంబాన్ని, పోర్ట్‌ను అతడు అన్ని సమస్యల నుంచి కాపాడగలిగాడా? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వాఉ చిత్రం.

**విశ్లేషణ**

ఇక విశ్లేషణ విషయానికి వస్తే డైరెక్టర్ సుజీత్ ఈ సినిమా కథ ను ఇటు ముంబై కి అటు జపాన్ కి బాగా సింక్ చేసుకొని రాసుకున్నాడు? ఇక సినిమా స్టార్టింగ్ లో మూవీ కి సంబంధించిన వరల్డ్ ను క్రియేట్ చేయడానికి, ఆ పాత్రలను ఎస్టాబ్లిష్ చేసిన విధానం బాగుంది.ఇవన్నీ ప్రాపర్ గా సెట్ చేయడానికి దర్శకుడు కొంత సమయాన్ని తీసుకున్నాడు. ఇక కొంతమందికి స్టార్టింగ్ సీన్స్ కొన్ని బోర్ కొట్టించే అవకాశం అయితే ఉంది. అయినప్పటికి కథని చెబుతున్నాడు కాబట్టి ప్రేక్షకులు ఇంట్రెస్టింగ్ గా కూర్చొని చూసే ప్రయత్నం కూడా చేశారు?నిజానికి ఓజీ వరల్డ్ అనేది చాలా పెద్దది. దాన్ని ఎస్టాబ్లిష్ చేయడానికి 30 మినిట్స్ సమయం అయితే తీసుకున్నాడు.ఇక ఆ తర్వాత పవన్ కళ్యాణ్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత నుంచి సినిమా నెక్స్ట్ లెవెల్ కి వెళ్ళిపోయింది?సుజిత్ సైతం సీన్ టు సీన్ ప్రేక్షకుడికి అర్థమయ్యే రీతిలో చెప్పే ప్రయత్నం చేశాడు? స్క్రీన్ ప్లే బాగా రాసుకున్నాడు. ఫస్టాఫ్ లో పవన్ కళ్యాణ్ ఎలివేషన్ కి సంబంధించిన సన్నివేశాలను నడిపిస్తూనే సినిమా కథ బిల్డ్ చేస్తు ముందుకు తీసుకెళ్లాడు?ఇక జపనీస్ సినిమాల్లో ఎలాంటి స్టైలిష్ మేకింగ్ ఉంటుందో ఈ సినిమాలో కూడా అలాంటి ఒక డిఫరెంట్ మేకింగ్ తో సినిమాని తెరకెక్కించే ప్రయత్నం అయితే చేశాడు? ఇక ఇంటర్వెల్ కి వచ్చేసరికి సినిమాని టాప్ లెవెల్ కి తీసుకెళ్లి ఇంటర్వెల్ సీన్ తో ఒక హై మూమెంట్ అయితే ఇచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు తనను ఎలాగైతే చూడాలి అనుకున్నారో అలాంటి ఒక రేంజ్ లో పవన్ కళ్యాణ్ ను ఎలివేట్ చేసి చూపించాడు? సెకండాఫ్ పోలీస్ స్టేషన్లో ఒక సీన్ అయితే ఉంటుంది. ఆ సీన్ లో ఉన్న పోలీస్ ఆఫీసర్ (ఎస్పై) పాత దానికి కొత్త దానికి వేరియేషన్ చెబుతాడు. దానికి పవన్ కళ్యాణ్ మిగతా పోలీస్ ఆఫీసర్స్ తో ఆ ఎస్పై మీద ఎటాక్ చేయించి, తుప్పు పట్టిన కత్తిని తీసుకువచ్చి ఆ ఎస్పై కి కౌంటర్ ఇవ్వడం, అలాగే అందులో పవన్ కళ్యాణ్ చెప్పిన డైలాగులు సెకండ్ హాఫ్ మొత్తానికి హైలైట్ గా నిలిచాయనే చెప్పాలి.సెకండాఫ్ లో ఈ సినిమాలోని కథని చెబుతూ ఓజీ ముంబై కి డాన్ ఎలా అయ్యాడు అనేది చెప్పారు. ఇక ఓజీ క్యారెక్టర్ కి ఒక రివెంజ్ ను సెట్ చేసి సెకండ్ హాఫ్ లోనే ఎస్టాబ్లిష్ చేయడం వల్ల ఆ సీన్లు కొంచెం డ్రాగయ్యాయి. ఒక ఫ్లోలో వెళ్ళిపోతున్న సినిమాకి అవి పంటికింది రాయి లా తగిలాయనే చెప్పాలి? నిజానికి అర్జున్ దాస్ ఎపిసోడ్ మొత్తానికి లేకపోయినా పెద్దగా సినిమాకి వచ్చే నష్టమైతే ఏమి ఉండేది కాదు. కావాలనే ఆ సన్నివేశాలను అందులో ఇరికించినట్టుగా అనిపిస్తోంది.ఇక ఓజీ పర్సనల్ లైఫ్ డిస్టర్బ్ అయి అతను ముంబై నుంచి వదిలేసి వెళ్లిపోయినట్టుగా కొన్ని సీన్స్ అయితే రాసుకున్నాడు? అవి కొంత వరకు వర్కౌట్ అయ్యాయి?ఇక సుజీత్ ఎమోషన్ ని చాలా వరకు హ్యాండిల్ చేసిన విధానం అయితే బాగుంది. ప్రతి సీన్ లో ఒక కోర్ ఎమోషన్ పట్టుకొని ముందుకు వెళ్ళారు. క్లైమాక్స్ ఎపిసోడ్ కి అయితే థియేటర్లు తగలడిపోతున్నాయనే చెప్పాలి? ఓజి కి ఎలివేషన్ ఇస్తూ క్లైమాక్స్ లో ఆయన కోసం జపాన్ వాళ్ళు రావడం అనేది నిజం గా నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి?

కానీ ఓజీ ? ఓమి మధ్య ఒక భారీ ఫైట్ అయితే లేదు. క్లైమాక్స్ లో ఓమి ని చాలా సింపుల్ గా చంపేసినట్టుగా చూపించారు. దీనివల్ల క్లైమాక్స్ ఏదో ఒక తెలియని అసంతృప్తితో ఎండ్ అయింది. హీరోకి, విలన్ కి మధ్య ఒక టగ్ ఆఫ్ వారైతే కనిపించలేదు. అది కనక ప్రాపర్ గా ఉండి ఉంటే సినిమా రేంజ్ మారిపోయేది? ఇక దాంతో పాటు గా సెకండాఫ్ లో హీరో ముంబై కి డాన్ ఎలా అయ్యాడు అనేది ఇంకా బాగా ఒక ఫైట్ రూపంలో ఒక ఎమోషనల్ సన్నివేశాన్ని వాడుకొని దాన్ని బాగా ఎలివేట్ చేసి ఆ పరిస్థితులను క్రియేట్ చేసి దాన్ని విజువల్ గా చూపించి ఎమోషనల్ గా కనెక్ట్ చేస్తే బాగుండేది?అలా కాకుండా ఒక క్యారెక్టర్ చేత అవతలి వ్యక్తి తోపు అని చెప్పిస్తే దానివల్ల ఎలివేషన్ అయితే పెద్దగా వర్కౌట్ అయితే కాదు?ఇక ఈ సినిమాలో ఆ తప్పు అయితే జరిగింది. అది భారీ మైనస్ అయింది? ఇక బ్యా గ్రౌండ్ స్కోర్ లో తమన్ చాలా వరకు జాగ్రత్తలు తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ప్రతి సన్నివేశానికి ఒక డిఫరెంట్ బ్యా గ్రౌండ్ స్కోర్ ని అందించే ప్రయత్నం చేశాడు? అలాగే మ్యూజిక్ విషయంలో కూడా ఆయన ఎక్కడ రాజీ పడకుండా చాలా మంచి సాంగ్స్ అయితే ఇచ్చాడు? ఈ సినిమాకి డిఓపి వర్క్ కూడా చాలా వరకు ప్లస్ అయింది. ప్రతి షాట్ లో ఒక కొత్తదనం చూపించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఇంట్రాడక్షన్ సీన్ లో కత్తి పట్టుకొని పవన్ కళ్యాణ్ నరుకుతున్నప్పుడు దాన్ని విజువల్గా చాలా బాగా చూపించారు? ఇంటర్ సెల్ సీన్ అయితే గూజ్ బంప్స్ వచ్చాయనే చెల్లి?

**ఆర్టిస్టుల పర్ఫామెన్స్**

ఇక ఆర్టిస్టుల పర్ఫామెన్స్ విషయానికి వస్తే పవన్ కళ్యాణ్ గత సినిమాల కంటే కూడా ఈ సినిమాలో చాలా బాగా నటించి మెప్పించే ప్రయత్నం అయితే చేశాడు. ముఖ్యంగా ఆయన పాత్ర కనిపించిన ప్రతిసారి తన నటనతో అందులో ఒక డెప్త్ ని క్రియేట్ చేసే ప్రయత్నం చేశాడు. ముఖ్యంగా ఆయన ఇంతకుముందు సినిమాల్లో నటించినట్టుగా కాకుండా ఇందులో చాలా సెలెక్టెడ్ గా నటించాడు. తన పాత్ర నుంచి ఎక్కడ డివియేట్ అవ్వకుండా చాలా బాగా నటించాడు? స్క్రీన్ మీద పవన్ కళ్యాణ్ ను చూస్తున్నంత సేపు ఒక గ్యాంగ్ స్టర్ ను చూసిన ఫీలింగ్ అయితే కలిగింది. ఆయన అందులో 100% ఇన్వాల్వ్ అయి నటించాడు. కాబట్టి ఆ ఫ్రెష్ ఫీల్ అయితే వచ్చింది? ఇక ఇమ్రాన్ హష్మీ విలన్ గా బాగా సెట్ అయ్యాడు? ఓమి పాత్ర లో కొన్ని మైనస్ గా అనిపించినప్పటికి తమ పాత్రకి నాయక్ చేశాడు?ప్రియాంక మోహన్ కనిపించినవి చాలా తక్కువ సీన్స్ అయినప్పటికి తన పాత్రతో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేసింది?

ప్రకాష్ రాజ్ స్క్రీన్ టైమ్ తక్కువే అయినప్పటికీ అతనిది ఇంపార్టెంట్ క్యారెక్టర్ కావడంతో ఆయన పాత్రకి న్యాయం చేశాడు? శ్రేయ రెడ్డి క్యారెక్టర్ చాలా రెబల్ గా కనిపించింది.ఇప్పటివరకు ఆమె క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చేసిన తక్కువ సినిమాలే అయినప్పటికి మంచి పాత్రలను ఎంచుకొని ఎనలేని గుర్తింపును సంపాదించుకుంటుంది. అర్జున్ దాస్ పాత్ర కి చాలా స్కోప్ అయితే ఉంది. ఇక దానికి తగ్గట్టుగానే ఆయన కూడా నటించే మెప్పించడం విశేషం?ఇక మిగిలిన నటీనటులందరు వాళ్ల పాత్రల పరిధి మేరకు ఓకే అనిపించారు?

టెక్నికల్ అంశాలు

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే తమన్ తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశాడు. సాంగ్స్ విషయంలోనే కాకుండా బ్యాగ్రౌండ్ స్కోర్ తో కూడా తన సత్తా చాటుకునే ప్రయత్నం చేశాడు. ప్రొడక్షన్ వాల్యూస్ సైతం సినిమా రేంజ్ కు తగ్గట్టుగా ఉన్నాయి. సినిమాకి ఏమైతే కావాలో అవన్నీ పర్ఫెక్ట్ సమకూర్చారు. అందువల్లే దర్శకుడు ఆ సినిమాని అంత రిచ్ గా తీయగలిగాడు?

ప్లస్ పాయింట్స్

పవన్ కళ్యాణ్ యాక్టింగ్

మ్యూజిక్

విజువల్స్

డైరెక్షన్

మైనస్ పాయింట్స్

సెకండాఫ్ కొంచెం డల్ అయింది?

డైలాగ్స్?

కొన్ని అనవసరమైన సీన్స్

## తుది దశకు చేరుకున్న గొల్లపూడి ఎగ్జిబిషన్

### ఈనెల 27న బాలకృష్ణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం..

### ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎంపీ కేశినేని శివనాథ్..

విజయవాడ : గొల్లపూడి సమీపంలోని మైదానంలో ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎటువంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలను సమన్వయంతో పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు.ఎగ్జిబిషన్ స్టాళ్లు, విద్యుత్, భద్రత, పార్కింగ్, ప్రజా సౌకర్యాలపై నిర్వాహకుల నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకున్న ఎంపీ కేశినేని శివనాథ్, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా సన్నాహాలు చేయాలని సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.ఈనెల 27వ తేదీ శనివారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. బాలకృష్ణ రాక సందర్భంగా ఎటువంటి లోపం లేకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా సూచించారు.అంతేకాకుండా శ్రేయస్ మీడియా అధినేత శ్రీనివాస్‌తో ప్రత్యేకంగా సమావేశమై ఏర్పాట్లపై సమీక్ష చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, కుటుంబాలతో వచ్చే సందర్శకులకు వినోదాత్మకంగా, ఆకర్షణీయంగా ఉండేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విజయవాడ ప్రజలకు ఈ ఎగ్జిబిషన్ ఒక విశేష అనుభూతిని కలిగించేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఎగ్జిబిషన్ విజయవాడలో సాంస్కృతిక, వినోద వేదికగా నిలవనుంది. కుటుంబాలు, యువత, పిల్లలకు ప్రత్యేక ఆకర్షణలతో ఈ ప్రదర్శన విజయవాడ ప్రజలకు చిరస్మరణీయ అనుభవాన్ని అందించబోతోంది.. అని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గొల్లపూడి అధ్యక్షుడు నూతలపాటి నారద, బిజెపి మైలవరం నియోజకవర్గం ఇన్చార్జ్ నూతలపాటి బాలకోటేశ్వరరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, టిడిపి లీగల్ సెల్ నాయకులు యెర్నేని వేదవ్యాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మున్సిపల్ శాఖకు సంబంధించిన 5 బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి నారాయణ.

అమరావతి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలు సవరణ-1,సవరణ-2,సవరణ-3,సవరణ-4 బిల్లులను మంత్రి నారాయణ వేర్వేరుగా ప్రవేశపెట్టారు. మొత్తం 5 బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది.

బిల్లుల వివరాలు.

1.నాలా చట్టం రద్దుతో మున్సిపాల్టీలు అదనపు అభివృద్ధి చార్జీలు వసూలకు సంబంధించి చట్ట సవరణకు ఆమోదం.

2.బహుళ అంతస్తుల భవనాల ఎత్తును 18 మీటర్లకు బదులు 24 మీటర్లకు మారుస్తూ చట్ట సవరణకు ఆమోదం.

3.నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్దీకరించేలా చట్ట సవరణకు ఆమోదం.

4.ఏపీలో పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్ గా నమోదు చేసుకునేందుకు గతంలో ఉన్న జనవరి 1వ తేదీ గడువుకు బదులు ఇకపై ఏప్రిల్ 1,జూలై1,అక్టోబర్ 1 గా మారుస్తూ చట్ట సవరణ బిల్లు.ఈ బిల్లుకు ఆమోదం.

5.వైఎస్సార్ తాడిగడప మున్సిపాల్టీ పేరును తాడిగడప మున్సిపాల్టీగా మారుస్తూ చట్ట సవరణకు ఆమోదం తెలిపింది.



## ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి చదువుతున్న దేవి శ్రీ ప్రసన్న ను సన్మానించిన కార్పొరేటర్ శ్రీ కమర్తపు మురళి

**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి చదువుతున్న దేవి శ్రీ ప్రసన్న బీహార్ రాజధాని పాట్నాలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి క్విజ్ పోటీ నందు తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని ప్రథమ బహుమతి సాధించి కళాశాలకు ఖమ్మం జిల్లాకు తెలంగాణకు మంచి పేరు తీసుకొచ్చిన సందర్భంలో స్థానిక శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి దేవి శ్రీ ప్రసన్న ను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## పనులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ఏడాది గడుస్తున్న జిల్లాలోని అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు టాయిలెట్స్, విద్యుత్, బోర్ వెల్స్ ,తదితర egs లో మంజూరైన పనులను వేగవంతం చేయాలని , పనులు పెండింగ్ లో ఉంచకుండా , నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని meo లను ఆదేశించారు . త్రాగు నీరు, మెజర్, మైనర్ పనులను పెండింగ్ వర్క్స్ పై దృష్టి సారించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో AAPC మౌలిక సదుపాయాల పనులు, EGS కింద పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, పాఠశాలలలో వర్షపు నీటి నిల్వ పైకప్పుల ప్రణాళిక, బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం వంటి ప్రధాన అంశాలపై చర్చ జరిగింది.

సమీక్షలో విద్యాశాఖ, DRDO, DDTW, CPO, మున్సిపల్ శాఖ, అన్ని DEE\T, AEES\T, EE PR, AE Flu తదితర అధికారులతో పాటు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రతి పనికి స్పష్టమైన గడువులు నిర్దేశించి, పనుల నాణ్యతపై దృష్టి సారించాలని సూచించారు. ఆయా శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా ప్రతీ మండలాల్లోని గ్రామాల వారీగా, అమ్మ ఆదర్శ పాఠశాలలు మౌలిక వసతులు నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో ప్రతీ పనీ తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని కొన్ని చోట్ల జాప్యం జరుగుతున్న తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం కమ్యూనిటీ సాఫ్ కిట్స్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్షించారు

ఇందిరమ్మ ఇండ్లు - మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకము తో అనుసంధానము -(90) రోజుల పనిదినాలు కల్పించడము

ఇందిరమ్మ ఇండ్లు, తెలంగాణ రైజింగ్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ

ఉద్దేశ్యము

తెలంగాణ ప్రభుత్వము ఇల్లు లేని గ్రామీణ పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణము చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఇందిరమ్మ ఇండ్లు" పథకము ప్రవేశ పెట్టింది. నిర్దేశము 2 ప్రకారము, ఆన్యువల్ మాస్టర్ సర్క్యులర్ 2024-25, ప్యార సంఖ్య 7.5.5 ప్రకారము PMAY-G / ఏదేని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇల్లు లేని గ్రామీణ పేదలకు ఇండ్లు మంజూరీ చేసిన లబ్దిదారులకు MGNREGS పథకము కన్వర్జెన్స్ ద్వారా (90) రోజుల నైపుణ్యము లేని పనిదినాలను ఇళ్ల నిర్మాణానికి మంజూరీ చేయడానికి అనుమతి ఇవ్వడము జరిగినది.

మార్గదర్శకాలుజి

TSHCL తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిధులతో " ఇందిరమ్మ ఇండ్లు" మంజూరీ చేసిన లబ్దిదారులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానముతో (కన్వర్జెన్స్) (90) రోజుల నైపుణ్యము లేని పనిదినాలను ఈ క్రింది విదంగా మం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ఆదర్శ రైతుకు సన్మానం



**అందోల్ నియోజకవర్గంలో ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, అందోల్ మండలం దానం పల్లికి చెందిన,ఆదర్శ రైతు, దేవ భక్తుని, నాగభూషణంను, బుధవారం సన్మానించారు, ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా, ఆదర్శ రైతు మహోత్సవాన్ని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, బోధన్ లోని కమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, (ఎల్ సి ఓ ఐ) చైర్మన్ డాక్టర్ జి, బాబురావు, డిస్ట్రిక్ట్ గవర్నర్, అమర్నాథ్ రావు, ప్రోగ్రాం చైర్మన్ శివన్నారాయణలు, ఆదర్శ రైతులను, శాలువా, మెమెంటో, ప్రశంస పత్రాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా కోఆర్డినేటర్, ఆకుల రాంబాబు, క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బి, రవి, శేఖర్ రెడ్డి,జి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు..

# విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి ముగ్గురు బాలికలపై అత్యాచారం



**హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి::** అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%. 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హెూటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## అంగన్‌వాడీ టీచర్ల సచివాలయం ముట్టడి.. అరెస్టు..ఆయా పోలీసు స్టేషన్లకు తరలింపు

## పట్టుకోరాని చోట పట్టుకుని ఈడ్చుకెళ్లారు.. పోలీసులపై అంగన్‌వాడీ టీచర్ల ఆగ్రహం



**హైదరాబాద్ సెప్టెంబర్ 25ప్రజాబలం ప్రతినిధి::** తమ డిమాండ్లను నెరవేర్చాలని సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చిన అంగన్‌వాడీ టీచర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పోలీసుల తీరుపై మహిళా టీచర్లు మండిపడ్డారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ.. పోలీసులు మమ్మల్ని ఆడోళ్లు అని కూడా చూడకుండా పట్టుకోరాని చోట పట్టుకుంటూ, ఈడ్చుకెళ్లి కొట్టారని వాపోయారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మంత్రులను ఇక ముందు ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు. మేమేమైనా దోచుకుంటున్నామా? మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్న పోలీసులు నశించాలి అని శాపనార్థాలు పెట్టారు.కాంగ్రెస్ మంత్రులు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఇప్పుడు అడిగితే మీ మొహాలు చూడాలంటేనే అసహ్యంగా ఉంది రాకండి అంటున్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన రూ. 18,000 జీతం అడుగుతున్నాం తప్పా కొత్త కోరికలు ఏం కోరడం లేదు. అనేక ప్రభుత్వాల హయాంలో మేము ధర్నాలు చేశాం కానీ ఇట్ల కొట్టి నిర్బంధించిన దిక్కుమాలిన ప్రభుత్వం ఇదొక్కటే అని అంగన్‌వాడీ టీచర్లు ధ్వజమెత్తారు. ప్రీప్రైమరీ పేరిట పిల్లలను వేరే బడులకు తరలిస్తే మా పరిస్థితి ఏంటి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంగన్‌వాడీ టీచర్లు నిలదీశారు.

## దళిత, లంబాడా మహిళల కాళ్ళు కడిగి పాదపూజ చేసిన ఈటల



**నారాయణ ఖేడ్ సెప్టెంబర్ 25ప్రజాబలం ప్రతినిధి:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సమాజిక సమరసత అభియాన్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ దళిత, లంబాడా మహిళల పాదాలు కడిగి పూలుచల్లి పాదపూజ చేసారు. విశ్వహిందూ పరిషత్ లో ఒక విభాగమైన సామాజిక సమరసత అభియాన్ కంటి లో ఈ కార్యక్రమం నిర్వహించింది. ఏ జాతి అయితే ఇన్నాళ్లు వెలివేయబడిందో వారికి ఈరోజు పాదపూజ చేసాం. ఏ ఊరికి వెళ్లినా దళితవాడ ఊరి బయట ఉంటే, తండాలు ఊరికి దూరంగా ఉంటాయి. తంత్రం వచ్చి ఇన్నాళ్లయినా ఊరికి దూరంగా విసిరేసినట్టు ఉండి అవమానపడుతున్న సందర్భంలో.. మనుషులందరూ కులమతాలకు అతీతంగా సమానంగా ఉండాలని భావనతో సామాజిక సమరత కార్యక్రమలో భాగంగా వెలివేయబడ్డ ఆడబిడ్డలకు మేము స్వామీజీలు పాదపూజ చేశామన్నారు. ఈ పాదపూజ ఆ జాతి ఆడబిడ్డలకు గౌరవాన్ని విశ్వాసాన్ని అందిస్తుందని భావిస్తున్నానన్నారు. మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో చాలా కాలం "రెండు గ్లాసుల " వ్యవస్థ ఉండేది. వాళ్ల గ్లాసులో వాళ్లే నీళ్లు, చాయ్ తాగాలి కడిగి పెట్టుకుని మళ్లీ దాంట్లోనే తాగాలి తప్ప మిగతావాళ్లతో కలిపేది లేకుండే..గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల ఇంకా ఇది కొనసాగుతుంది. వీటిని అంతం చేయడానికి చేసే ఈ ప్రయత్నం సజావుగా ఇంకా గొప్పగా జరగాలని కోరుకుంటున్నాను. ఈ రోజు ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసిన ధనుంజయ కు ధన్యవాదములు. ఈరోజు దళిత, లంబాడా మహిళల పాదపూజ చేసినందుకు నేను గర్వపడుతున్నానన్నారు.

## ఖాళీ స్థలంలో నిల్వ ఉండిన మురికి నీళ్లను యాంకర్ సాయంతో తొలగించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని సిద్ధార్థ నగర్ లో ఖాళీ స్థలంలో నిల్వ ఉన్న మురికి నీటిని స్వచ్ఛభారత్ ట్యాంకర్ సాయంతో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# రాబోయే కాలంలో

## తెలంగాణలో బిజెపి ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

### బిజెపి పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్



**హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:** రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మావంతు కృషి చేస్తానని బిజెపి పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తెలిపారు. బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన ననంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్ ఎన్నికల సందర్భంలో, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలంగాణ రోల్ మోడల్ అంశంపై చర్చించారు. వారు ఈ "తెలంగాణ మోడల్"ను బీహార్ లో, దేశంలో విస్తరించాలంటూ చెబుతున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే%ొ% కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మోడల్ అనే పేరుతో ప్రజలను మోసం చేస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత 22 నెలలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలన చేస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎఫ్3 %-%మాత్రమే చేస్తోందని విమర్శించారు. వాగ్దానాలు చేస్తుంది, కానీ వాటిని అమలు చేయదన్నారు. హామీలు ఇస్తుంది. అమలు మాత్రం శూన్యం. ప్రజలను మోసం చేస్తూ, వారి గౌరవం, హక్కులను దొంగిలిస్తోందన్నారు..బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ రెండూ ప్రజలను మోసం చేశాయి. ప్రజలకు వాగ్దానాలు, హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేదు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ఉద్యమకారులకు చెబుతున్న మాటలివే.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు పెద్ద హామీలతో ప్రాచారం చేశారు: "తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వస్తే అన్ని హామీలు ఫుల్ ఫిల్ చేస్తాం" అని అన్నారు. కానీ ఈ హామీలు ప్రజల కోసం నెరవేరలేదు. ఇదే విధమైన పరిస్థితి కర్ణాటకలో కూడా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకొస్తామని అనేకసార్లు చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి... ఏ ఒక్క ఇండస్ట్రీ, ఫ్యాక్టరీ లేదా ఉద్యోగసృష్టి చేయకుండా వైఫల్యం చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలనలో ఎన్ని సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చాయి, ఎన్ని పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి, వాటి వివరాలు శ్వేతపత్రం విడుదల చేయాలి. తెలంగాణ రోల్ మోడల్ అంటూ మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపద, నీటి వనరులు, నిధుల వినియోగం గురించి ఎందుకు క్లారిటీ ఇవ్వలేదు? కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుండి 524 అడుగులు పెంచే ప్రయత్నం చేస్తున్నప్పటికీ కూడా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడంలేదు? హైకోర్టు కూడా మొట్టికాయలు వేసి సెప్టెంబరు 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆదేశించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తప్ప చర్యలు తీసుకోలేదు. ఫలితంగా పంచాయతీల్లో పాలన లేక పూర్తిగా స్తంభించిపోయాయి. కనీసం బతుకమ్మ సంబరాలు కూడా గ్రామపంచాయతీలు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తమైంది. గుంతలు పూడ్చేవారు లేరు, చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోతోంది. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ద్వారా సంవత్సరానికి రూ. 1500%-%2000 కోట్ల నిధులు డైరెక్ట్‌గా వస్తాయి, కాని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.3,500 వేల కోట్ల రూపాయలు ఆగిపోయాయి. ఇంత దరిద్రమైన పాలన ఎప్పుడూ చూడలేదని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ 100% పారదర్శకంగా, చట్టబద్ధతతో అమలు చేయాలి. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి, 42% బీసీలకే ఇవ్వాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భ్యర్థులకు 42% కంటే ఎక్కువగా 45% రిజర్వేషన్ కల్పించనుంది. ఈ జీవో అమలు లీక్స్, షార్ట్ ఫాల్స్ లేకుండా, ఫుల్ ప్రూఫ్ విధానంలో చేయడం అవసరం. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30 లోపట నిర్వహించాలి, దీనికి కోర్ట్ జోక్యం అవసరం లేకుండా పూర్తి చేయాలి. నాకు బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన ఈ సందర్భంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , కేంద్రమంత్రులు జి. కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్ , రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** గురువారం జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 40 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

ఎస్.సిలకు 1, 4, 18, 21, 28. నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 25 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. Agency Area శ్రీశ్రీ 9 Shops ST Caste

%ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ఆదర్శ రైతుకు సన్మానం



**అందోల్ నియోజకవర్గంలో ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, అందోల్ మండలం దానం పల్లికి చెందిన,ఆదర్శ రైతు, దేవ భక్తుని, నాగభూషణంను, బుధవారం సన్మానించారు, ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా, ఆదర్శ రైతు మహెూత్సవాన్ని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, బోధన్ లోని కమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, (ఎల్ సి ఓ ఐ) చైర్మన్ డాక్టర్ జి, బాబురావు, డిస్ట్రిక్ట్ గవర్నర్, అమర్నాథ్ రావు, ప్రోగ్రాం చైర్మన్ శివన్నారాయణలు, ఆదర్శ రైతులను, శాలువా, మెమెంటో, ప్రశంస పత్రాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఏరియా కోఆర్డినేటర్, ఆకుల రాంబాబు, క్లబ్బు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బి, రవి, శేఖర్ రెడ్డి,జి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు...

## పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు.




**సెప్టెంబర్ 25, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::-**

పీఎం జన్ మన్ కార్యక్రమంలోని అన్ని పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విభూ నాయర్ కలెక్టర్లను ఆదేశించారు.

పీఎం జన్ మన్ (ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్) కార్యక్రమం అమలుపై గురువారం ఢిల్లీలోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని పలువురు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విభూ నాయర్ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పీఎం జన్ మన్ కింద ఆధార్ కార్డుల నమోదు, ఆయుష్ కార్డులు, జన్ ధన్ ఖాతాల వినియోగం, పక్కా గృహాల నిర్మాణం, పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలను కలెక్టర్లు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని సూచించారు. ఆది కర్మయోగి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే స్థల సేకరణ, మౌలిక వసతుల నిర్మాణ పురోగతి అంశాలను వివరంగా తెలుసుకున్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో మాట్లాడుతూ, పీఎం జుగా, దర్తి అబా, ఆది కర్మయోగి కార్యక్రమాల్లోని అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించేందుకు పంచాయతీ కార్యదర్శులు సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. జిల్లాలోని 24 హాబిటేషన్లలో 771 పక్కా గృహాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆది కర్మయోగి కింద 9 బ్లాకులు, 32 హాబిటేషన్లలో గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఐదేళ్ల ప్రత్యేక కార్యాచరణ అమలు పరుస్తామని చెప్పారు. అదేవిధంగా ఆది సేవా కేంద్రాలను ఏర్పాటు చేసి గిరిజన సమాజానికి నూతన అంగన్వాడీలు, వసతి గృహాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, ప్రైమరీ పాఠశాలలు, రోడ్డు కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు ప్రారంభించామని కలెక్టర్ వెల్లడించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**సెప్టెంబర్ 25, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి::-** బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసిక జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి బ్యాంకర్లు, అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల ప్రజలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతులు, వీధి వ్యాపారులు, విద్యార్థులకు రుణ మంజూరులో ఆలస్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రుణాలు అందజేయాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలని, విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలు, వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకులకు వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండగ ప్రతీక అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.

గురువారం ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

బతుకమ్మ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పూల పండగ అని అన్నారు.

తెలంగా సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండగ నిదర్శనమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు

బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మెమెంటో లు అందించి అభినందించారు.

కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## నాంపల్లి టిఎన్జిఓఎస్ భవన్ వద్ద బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:**

హైదరాబాద్ నాంపల్లి టిఎన్జిఓఎస్ భవన్ వద్ద బతుకమ్మ సంబరాలలో ముఖ్య అతిధి గా పాల్గొన్న తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి బతుకమ్మ ప్రాకృతిక పండుగ అందరూ బాగుండాలని జరుపుకొనే పండుగ అన్నారు తెలంగాణ సంప్రదాయ ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని తెలిపిన నిర్మలా జగ్గారెడ్డి గారు టిఎన్జిఓ మహిళ నాయకులతో కలిసి బతుకమ్మ ఆడి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అదేక్షులు జగదీష్ ,సంగం నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో ఘనంగాబతుకమ్మ వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి



**హైదరాబాద్(సిద్ధిపేట) సెప్టెంబర్ 25ప్రజాబలం ప్రతినిధి:** సిద్ధిపేట జిల్లా ములుగులో ఉన్న కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. 4వ రోజు నానబియ్యం బతుకమ్మ వేడుకల్లో వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూనివర్సిటీ లో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడ్తుందన్నారు భవానీ రెడ్డి. బతుకమ్మ అంటేనే ప్రకృతితో ముడిపడ్డ పండుగని, పువ్వులనే పూజించే ఫెస్టివల్ ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఈనెల 28న ఎల్బీ స్టేడియంలో రెండు కేటగిరిలలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పది వేల మందితో 63 ఫీట్ల బతుకమ్మ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిద్వారా టూరిజాన్ని కల్చర్ను ప్రమోట్ చేసుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి పల్లెలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగేలా చూస్తుందని తెలిపారు. కోట్లాడి సాధించుకున్న తెలంగాణలో పదేండ్లు ఒకే కుటుంబం ఏలిందని, బతుకమ్మ వేడుకలో సైతం ఆ కుటుంబమే కనిపించేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో బతుకమ్మ పండుకలో ప్రతి ఆడబిడ్డా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ రాజీ రెడ్డి తోపాటు అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విష్ణుపురి, భ్రమరాంబికా నగర్ పార్కులలో పనుల పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్









**హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:** మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ గురువారం జి హెచ్ ఎం సి హార్టికల్చర్ అధికారులతో కలిసి విష్ణుపురి మరియు భ్రమరాంబికా నగర్ లలోని పార్కులలో దాదాపు మూడు లక్షల రూపాయలతో చెప్పట్టిన మైంటైనన్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ముక్యంగా వర్షపు నీరు నిలిచి బురద గుంతలుగా మారిన ప్రదేశాలలో మట్టిని పోయించడం, చెట్ల కొమ్మలను కత్తిరించి సుందరీకరణ పనులు చెప్పట్టడం, నీటి కనెక్షన్స్ బాగు చేయించడం, ఇంకుడు గుంతలు వెయ్యించడం జరుగుతుందని తెలిపారు.. అదే విధంగా రాత్రి పూట మత్తు పదార్దాలు సేకరించిన ఆకతాయిలు, సంఘ వ్యతిరేక పనులు చేస్తుండటం తో పూర్తిగా తాళాలు వేసి కాలనీ సమాఖ్యకు అప్పగించామని సూచించారు..పోలీస్ పాట్రోల్ పెంచాలని పోలీస్ అధికారులను కోరారు. అదే విధంగా మారుతి నగర్ పార్క్ నిర్వహణకు ఇవ్వాల్సిన డబ్బులు కాలనీ సమాఖ్య కు గత 6 నెలలుగా ఇవ్వట్లేదని వెంటనే విడుదల చెయ్యాలని కోఏరారు..ఈ కార్యక్రమం లో హార్డికల్చర్ మేనేజర్ మహేశ్వరి, రాజు,రమేష్, సుబ్బారావు,జైకృష్ణ, హరినాథ్ గౌడ్, మహేందర్, శంకర్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పదాది కారుల బాద్యతల స్వీకరణ







**హైదరాబాద్ సెప్టెంబర్ 25 ప్రజాబలం ప్రతినిధి:** బీబిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వేముల అశోక్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా ఆత్మకూరి కాంతి కిరణ్, బాధ్యతలు బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య సమక్షంలో చేపట్టారు. బిజెపి రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధిగా ఎన్ వి సుభాష్, బాధ్యతలు చేపట్టారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లాల్ సింగ్ ఆర్య మరియు బిజెపి రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి శ్రీ ఎన్ వి సుభాష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీలోకి నూతన సభ్యత్వం





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 సెప్టెంబర్ 2025**భారత రాష్ట్ర సమితి పార్టీకి పూర్వ వైభవ దాఖలగా మణికొండ లోనీ ఉత్సాహ బరితులైన యువకులు దీపక్ సింగ్, మందా నరేష్, ఎర్రోల నగేష్, షేక్ ఖదీర్, అభీ తది తరులు మణికొండ లోనీ పార్టీ స్థానిక నాయకులు కలసి కట్టుగా చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మరియు పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డిల సమక్షములో బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగినది.

ఈ సమయములో నూతనముగా పార్టీలో చేరిన నాయకులను ఉద్దేశించి పార్టీ పటిష్టతకై తమ సంపూర్ణ మద్దతు, కృషి చేయాలని మరియు పాత క్రొత్త తేడాలు చూపకుండా అందరూ కలసి కట్టుగా పనిచేస్తూ పార్టీ పురోభివృద్ధి కోర్కై పాటు పడాలని సబితా ఇంద్రారెడ్డి హితవు పలికినారు.

తదనంతరం యువ నాయకుడు దీపక్ సింగ్ పుట్టిన రోజు సందర్భంగా పెద్దలందరి ఆశీర్వాదం గైకొని కేక్ కట్ చేయడం జరిగినదని స్థానిక మునిసిపాలిటీ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మరియు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, భాను చందర్, జై రామ్, గోరుకంటి విఠల్, సుమనళిని, సుమన్, దస్తగిర్, శ్రీశైలం, కందాడ ప్రవీణ్, మోనేష్ తది తరులు తెలియ జేసినారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:**జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారద లతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీఐ (ఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

## గుడికందుల తిరుపతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పీఐ (ఎ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన గుడికందుల తిరుపతిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్ నియమించారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తిరుపతిని జిల్లా అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే విదంగా తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గరిగే వెంకటేశ్వర్లు, ధర్మపురి శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్, దర్శనాల వెంకటస్వామి పాల్గొన్నారు.



# సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన గోదావరి రివర్ బోర్డు చైర్మన్ సభ్యులు

## సింగూరు ప్రాజెక్టు వద్ద శ్రమదానం చేసిన రివర్ బోర్డు సభ్యులు

## దిగువకు నీటి విడుదల 80 వేల క్యూసెక్కులకు పెంచడం జరిగింది


## ప్రాజెక్టు నీటిపారుదల శాఖ ఈఈ బి,బీమ్,

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల సింగూర్ ప్రాజెక్టును, గోదావరి రివర్ బోర్డు చైర్మన్, బోర్డు సభ్యులు బుధవారం పరిశీలించారు, సింగూర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో, గోదావరికి ఉపనదిగా ఉన్నటువంటి, మంజీర పై ఉన్న సింగూరు ప్రాజెక్టును, గోదావరి రివర్ బోర్డు చైర్మన్ బీ,పీ,పాండే, మెంబర్ (ఫర్ పవర్ ) ఆర్, ఎం, రంగరాజన్, మరియు బోర్డు సభ్యులు, పరిశీలన కోసం వచ్చారు, అయితే ప్రాజెక్టులో కేవలం 16, టీఎంసీలు మాత్రమే ఉంచాలని, లేలిచో ప్రాజెక్టుకు ప్రమాదం ఏర్పడుతుందని, డ్యామ్ సేఫ్టీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో, ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో, ప్రాజెక్టు నాణ్యతను పరిశీలించేందుకు వచ్చారు, అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం నీటి నిలువ ఉంచాలని అధికారులకు సూచించారు, అనంతరం ప్రాజెక్టు వద్ద, గోదావరి రివర్ బోర్డు చైర్మన్ తో పాటు, బోర్డు సభ్యులు శ్రమదానం చేశారు, ఈ కార్యక్రమంలో బోర్డు చైర్మన్ బి,పి,పాండే, మెంబర్ ఆర్,ఎం,రంగరాజన్, మరియు



గోదావరి రివర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు... సింగూరు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఈఈ బీమ్, సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల, 80, వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ఈరోజు అనగా 25,,9,2025, నాడు ప్రాజెక్టు ద్వారా(16,15,14,4,5,) గేట్లను, 2,00 మీటర్ల మేర(,3,8,9 మరియు 10,)1,50, మీటర్ల వరకు ఎత్తి, 9,గేట్ల ద్వారా, నీటి విడుదల 80,వేల క్యూసెక్కులకు పెంచడం జరిగిందని, కావున మంజీర





పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా పశువుల,కాపరులు, అలాగే మత్స్యకారులు, చేపల వేటకు నది వైపు వెళ్లొద్దని ప్రాజెక్టు అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ ఈఈ,బీమ్,తెలియజేశారు, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29,917, టీఎంసీలు కాగా నేటి ఉదయం 6 గంటలకు 16,919, టీఎంసీలుగా ఉందని, యావరేజ్ ఇన్ ఫ్లో 71450, క్యూసెక్కులు, యావరేజ్ అవుట్ ఫ్లో,77409,క్యూసెక్కులు కాగా, జెన్కో 1498, క్యూసెక్కులు, సింగూర్ లెఫ్ట్ కెనాల్ కు 120, క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి 80, క్యూసెక్కులు, మిషన్ భగీరథలకు 70,,కుసెక్కులు, ఎవపోరేషన్ 390, క్యూసెక్కులు, అయితే ప్రాజెక్టులోకి మరింత వరద వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదల 80 వేల క్యూసెక్కులకు పెంచడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలియజేస్తున్నారు.....

# మర్పల్లి మండలం నుండి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ గా ధనసిరి దివ్య



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / మర్పల్లి మండలం నుండి గ్రూప్ ఫస్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ గా ఎంపిక, వివరాల్లోకి వెళ్తే సామాజిక కార్యకర్త కూతురు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ గా ధనసిరి దివ్య వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ? ధనసిరి ప్రకాష్ రాణి,ల అమ్మాయి ధనసిరి దివ్య. టీజిపిఎస్సీ గ్రూప్ ఫస్ట్ పరీక్షలో ఉత్తీర్ణులయి . ఆమెకు గ్రూప్ ఫస్ట్ అధికారిగా అసిస్టెంట్ ఎక్సైజ్ సుపారిడెంట్ గా ఎంపిక అయినందుకు మండల స్థాయి ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు ధనసిరి ప్రకాష్ స్వచ్ఛంద సంస్థలో బాధ్యతగా వారి విధినిర్వహణలో అనేకమంది విద్యార్థులకు జ్ఞానం అనే వెలుగు వైపు నడిపించిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి అనేక రాష్ట్రాల్లో చైల్డ్ రైట్స్ పై పని చేసిన వారిని అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు ధనసిరి ప్రకాష్ రాణి కుటుంబానికి ?అభినందనలు తెలియ జేశారు,

# సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా కలవేన శంకర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:**పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ (కేంద్రపాలిత ప్రాంతం) లో సెప్టెంబర్ 21 నుండి 25 వరకు జరిగిన సిపిఐ 25 వ జాతీయ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా 3 వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏ.ఐ.టి.యూ.సి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు లు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి సంఘం ఎ.ఐ.ఎస్.ఎఫ్ నుండి మొదలుకొని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో కార్మికులకోసం మరియు కార్మికేతరుల కోసం ప్రతి ఇంటికి నీటి వసతి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారు. శ్రీరాంపూర్ లో కార్మికులకు సింగరేణి సంస్థ ఇచ్చే ఉచిత విద్యుత్ బంద్ చేస్తున్నప్పుడు కార్మిక కుటుంబాలకు ఉచిత విద్యుత్ బంద్ చేయద్దని జరిగిన పోరాటంలో ఆసిఫాబాద్ జైలుకు కూడా వెళ్ళారు. అమరజీవి కామ్రేడ్ పి నర్సయ్య స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చానని సిపిఐ జాతీయ సమితి సభ్యులు కలవేన శంకర్ తెలిపారు.

# పురస్కారాల పులిపాటి

## సామాజిక సేవకుడికి జీ తెలుగు అచీవర్స్ అవార్డ్ మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేత









**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం)** ప్రతి కదలిక నిస్వార్థంతో కూడినదే అయితే గుర్తింపు దానంతట అదే వస్తుంది. పది మందికి సాయపడే మనసే ఉంటే ప్రశంశలు వాన జల్లులా కురుస్తాయి సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ విశిష్ట సేవలతో నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా "వాగ్దేవి" విశిష్ట సేవా పురస్కారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ విద్యా సంస్థల అవార్డును అందుకున్న ప్రఖ్యాత వ్యక్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ అమ్ముల పొదిలోకి మరో పురస్కారం వచ్చి చేరింది. సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ జీ తెలుగు అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం జీ తెలుగు యాజమాన్యం ఈ పురస్కారాన్ని పులిపాటికి ప్రదానం చేసింది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ సినీ దర్శకుడు హరి శంకర్, ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, జీ తెలుగు చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ లు జీ తెలుగు అచీవర్స్ అవార్డును పులిపాటి ప్రసాద్ కు బహుకరించారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సినీ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి, ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ, రికార్డ్ హోల్డింగ్ మౌంటెనీర్ కళావత్ పూర్ణ పాల్గొన్నారు.

సేవానిరతికి పురస్కారాలెన్నో

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు, మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం, మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాదరావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జిలను ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన, అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా "పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు"ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డును పులిపాటి అందుకున్నారు అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో "మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు"ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు

2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని పులిపాటి అందుకున్నారు

## పండుగకు ఊరెళ్తున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 25:**రానున్న దసరా,బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళు న్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిది.

ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.


విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలి, బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.

ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.

హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్,ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్, మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా,లేరా అనేది తెలియదు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కల్యాణిఖని ఓపెన్ కాస్ట్ లో చండీయాగం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:**శ్రీ దేవి నవరాత్రులను పురస్కరించుకొని గురువారం కేకే ఓసి లో చండీ హోమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధకృష్ణ, ఎస్.ఓ.టూ.జి.ఎం విజయ్ ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎమ్. మల్లయ్య, గని మేనేజర్ కె. రామరాజు, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అసిస్టెంట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కమిటీ నాయకులు సి.వి రమణ, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గోపతి సత్యనారాయణ, కేకే ఓసి పిట్ సెక్రటరీ మర్రి కుమార స్వామి భక్తులు, కార్యకర్తలు, నాయకులు, షిఫ్ట్ ఇన్చార్జిలు, సేఫ్టీ కమిటీ, సభ్యులు మైన్స్ కమిటీ సభ్యుల పాల్గొనగా అన్నదానం నిర్వహించారు.

## అక్టోబర్ 2న విజయదశమి - వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 25**తెలంగాణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను తేదీలను తెలిపారు. ప్రముఖ వేద పండితులు మండలేముల దుర్గాప్రసాద్ శర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 29 సోమవారం నాడు సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 02 గురువారం దసరా పండుగను నిర్వహించుకోవచ్చునని తెలిపారు.




యాంకర్: మూతబడిన ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు ఆసక్తిగా వచ్చి చదువుకునేందుకు ఎంతో కృషి చేసిన సేవలను గుర్తించి హెడ్ మాస్టర్ కు అవార్డ్ ఇచ్చింది శారధా ఎడ్యుకేషనల్ సొసైటీ. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యర్రంబెల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న వనం శ్రీనివాసులు కు తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా అవార్డ్ ప్రధానం చేశారు. గత 12 ఏళ్లుగా మూతబడిన యర్రంబెల్లి ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించి..మౌళిక వసతులు కల్పించి...పాఠశాల పట్ల విద్యార్థులను ఆకర్షించే విధంగా కృషి చేశారు ప్రధానోపాధ్యాయులు వనం శ్రీనివాసులు. నేషనల్ టీచర్స్ డే సందర్భంగా హైదరాబాద్ లోని బిర్లా పానిటోరియంలో జరిగిన అవార్డు ఫంక్షన్ లో నేషనల్ టీచర్ ఎక్సలెన్స్ అవార్డు ను వనం శ్రీనివాసులకు అందజేశారు.

## తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలి: మెతుకు ఆనంద్



విికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:మైటీ ఫంక్షన్ హాల్ లో కోట్ పల్లిమండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ఆధ్వర్యంలో నిర్వహించిన లిబతుకమ్మ సంబరాల్లోబి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక, సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియ.



పూలు, ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది మనమంతా ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి. మహిళ తన జీవితంలో ఆనందం, వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుంది.

తెలంగాణ ప్రజలకు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగఅట్లాంటి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం ఎంత వరకు సమంజసం? ఇందిరమ్మ కు తెలంగాణ కు ఏమిటీ సంభందం. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు బతుకమ్మ చీరలు అని తీసేసి ఇందిరమ్మ చీరలు అని పెట్టుకున్నారు, రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు బదులు ఇందిరమ్మ పండుగ అంటారేమో అని తెలిపారు

## సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో చర్చలు బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:మందమర్రి ఏరియా కేకే 5 గనిపై కార్మికుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం గురువారం బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ సందర్శించారు. ఈసందర్భంగా కార్మికులతో వారు మాట్లాడుతూ లాభాల వాటా విషయంలో యాజమాన్యం ఒంటెద్దు పోకడగా ప్రవర్తించిందని అన్నారు. మేము నికర లాభాల నుండి 35% అడిగినప్పటికీ సింగరేణి యాజమాన్యం కలిసి 34% తో సరిపెట్టారని అలాగే కాంట్రాక్టు కార్మికులకు కూడా పదివేల రూపాయలు చెల్లించాలని అడిగామని కానీ 5500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. సొంత ఇంటి పథకం పెరిక్స్ ఇన్కమ్ టాక్స్ మారుపేర్ల విషయం కొత్త గనులు తదితర అంశాలను దసరా తర్వాత యూనియన్ తో చర్చిస్తామని అన్నారని అన్నారు. కేకే 5 గనికి నాణ్యమైన డ్రిల్ రాడ్స్ లేక కోల్ కట్టర్ కార్మికులకు ఇబ్బంది అవుతుందని స్ట్రక్చర్ సమావేశంలో నాణ్యమైన డ్రిల్ రాడ్స్ అడిగి తెప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, పంగ చంద్రశేఖర్, బుక్య రాజేందర్, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టును పరిశీలించిన గోదావరి రివర్ బోర్డు చైర్మన్ సభ్యులు

### సింగూరు ప్రాజెక్టు వద్ద శ్రమదానం చేసిన రివర్ బోర్డు సభ్యులు

### దిగువకు నీటి విడుదల 80 వేల క్యూసెక్కులకు పెంచడం జరిగింది

### ప్రాజెక్టు నీటిపారుదల శాఖ ఈఈ బి,బీమ్,





అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : పుల్కల్ మండల పరిధిలో గల సింగూర్ ప్రాజెక్టును, గోదావరి రివర్ బోర్డు చైర్మన్, బోర్డు సభ్యులు బుధవారం పరిశీలించారు, సింగూర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో, గోదావరికి ఉపనదిగా ఉన్నటువంటి, మంజీర పై ఉన్న సింగూరు ప్రాజెక్టును, గోదావరి రివర్ బోర్డు చైర్మన్ బీ,పీ,పాండే, మెంబర్ (ఫర్ పవర్ ) ఆర్, ఎం, రంగరాజన్, మరియు బోర్డు సభ్యులు, పరిశీలన కోసం వచ్చారు, అయితే ప్రాజెక్టులో కేవలం 16, టీఎంసీలు మాత్రమే ఉంచాలని, లేలిచో ప్రాజెక్టుకు ప్రమాదం ఏర్పడుతుందని, డ్యామ్ సేఫ్టీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో, ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో, ప్రాజెక్టు నాణ్యతను పరిశీలించేందుకు వచ్చారు, అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం నీటి నిలువ ఉంచాలని అధికారులకు సూచించారు, అనంతరం ప్రాజెక్టు వద్ద, గోదావరి రివర్ బోర్డు చైర్మన్ తో పాటు, బోర్డు సభ్యులు శ్రమదానం చేశారు, ఈ కార్యక్రమంలో బోర్డు చైర్మన్ బి,పి,పాండే, మెంబర్ ఆర్,ఎం,రంగరాజన్, మరియు గోదావరి రివర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు... సింగూరు దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, ఈఈ బీమ్, సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల, 80, వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ఈరోజు అనగా 25,,9,2025, నాడు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాజెక్టు గేట్లు (16,15,14,4,5,) గేట్లను, 2,00 మీటర్ల మేర(,3,8,9 మరియు 10,)1,50, మీటర్ల వరకు ఎత్తి, 9,గేట్ల ద్వారా, నీటి విడుదల 80,వేల క్యూసెక్కులకు పెంచడం జరిగిందని, కావున మంజీర పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా పశువుల,కాపరులు, అలాగే మత్స్యకారులు, చేపల వేటకు నది వైపు వెళ్లొద్దని ప్రాజెక్టు అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీటిపారుదల శాఖ ఈఈ,బీమ్,తెలియజేశారు, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29,917, టీఎంసీలు కాగా నేటి సాయంత్రం 6 గంటలకు 17,051, టీఎంసీలుగా ఉందని, యావరేజ్ ఇన్ ఫ్లో 80571, క్యూసెక్కులు, యావరేజ్ అవుట్ ఫ్లో,77821,క్యూసెక్కులు కాగా, జెన్కో 1440, క్యూసెక్కులు, సింగూర్ లెఫ్ట్ కెనాల్ కు 120, క్యూసెక్కులు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై కి 80, క్యూసెక్కులు, మిషన్ భగీరథలకు 70,,కుసెక్కులు, ఎవపోరేషన్ 390, క్యూసెక్కులు, అయితే ప్రాజెక్టులోకి మరింత వరద వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదల 80 వేల క్యూసెక్కులకు పెంచడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలియజేస్తున్నారు.....

## వీణవంక మండల మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 25 వీణవంక మండలంలో మున్నూరు కాపు యూత్ మండల స్థాయి లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తన నియామకం పట్ల ప్రశాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ను వీణవంక లో మరింత బలోపేతం చేస్తానని,నా నియామకం కి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి, పాల్గొన్నారు

## జిల్లాలోని జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మను చౌదరి




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 25:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మను చౌదరి సూచించారు.

గురువారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాల పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి రోడ్డు విస్తరణ పై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. రోడ్డు విస్తరణకు సంబంధించిన కోర్టు కేసులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రోడ్డు విస్తరణకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి ప్రతి కేసు పూర్వపరాలు తెలుసుకొని, తీసుకోవలసిన చర్యల పై అధికారులకు అవసరమైన సలహాలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎస్డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్ హెచ్ ఎ పిడి శ్రీనివాసరావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పర్మినెంట్ కార్మికులకు దసరా పండుగ బోనస్ -యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 25:కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల ఆదాని సిమెంట్ కంపెనీ మేనేజ్మెంట్ తో యూనియన్ ప్రెసిడెంట్ కొక్కిరాల సత్యపాల్ రావు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యుల సమక్షంలో బోనస్ కొరకు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా లోడింగ్ ఉద్యోగుల బోనస్ సమస్యపై మేనేజ్మెంట్ తమ సమ్మతిని వ్యక్తం చేసిందన్నారు. లొడింగ్ మరియు పర్మనెంట్ ఉద్యోగులకు మొదటి సంవత్సరం పాత బోనస్ 35,500కి 4,000 ను కలిపి 39,500 రెండవ సంవత్సరం, పాత బోనస్ 39,500కి 2,000 ను కలిపి 41,500 ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఓరియంట్ కంపెనీ ఉన్న సమయంలో గత యూనియన్ 2023-24 సంవత్సరంలో 1,000 మాత్రమే పెంచిన సందర్భంలో, మన యూనియన్ ప్రతిష్టాత్మకంగా 1వ సంవత్సరానికి 4,000, 2వ సంవత్సరానికి 2,000 పెంపు సాధించిందని ఆయన తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు (గత 6 సంవత్సరాలుగా బోనస్ 1 రూపాయి ఇంకా పెంచలేదని తాను యూనియన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన తర్వాత పాత 16,800 నుండి కొత్తగా 1,000 పెంచి 17,800/- గా ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా సిమెంట్ కంపెనీ ఉద్యోగులకు దసరా మరియు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కేంద్రంలో ఐదవరోజు అట్ల బతుకమ్మ







ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 25:ప్రతిరోజు తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి రోజుకు ఒక తీరు నైవేద్యములు సమర్పించి మహిళలంతా ఎంతో ఉత్సహాంగా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆటలు ఆడడం వారి మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు.

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గురువారం ఐదవరోజు అట్ల బతుకమ్మ ను పురస్కరించుకొని

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా డిఆర్డిఓ, విద్యా శాఖ, సిపిఓ, మెప్మా, డిటిడిఓ, జిల్లా బిసి, ఎస్సీ, మైనారిటి సంక్షేమ శాఖలు నిర్వహించారు.ఈ బతుకమ్మ వేడుకలలో డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ బతుకమ్మ అడారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, డిఈఓ విజయ కుమారి, సిపిఓ శేఖర్, జిల్లా బిసి వెల్ఫేర్ ఝాన్సీరాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, మైనారిటి అధికారి కాంతమ్మ, ఉపాధి కల్పనాధికారి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com